

16లో...

## విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ అందించాలి

కలెక్టర్ పమేలా సత్పతి


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 04, మే 2025 16 పేజీలు


# మళ్లీ తెరపైకి.. పోలీస్ ఫైనాన్స్

## హెడ్ క్వార్టర్ కేంద్రంగా దందా

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**
దందా దందా.. మాకేది కాదు అడ్డు.. ఏం చేసినా చెల్లిపోతుంది.. ఏ పంచాయతీ అయినా తిరిగి తిరిగి వచ్చేది మా దగ్గరకే...అందుకే సామాన్యుల జీవితాలే పెట్టుబడిగా డబ్బున్నవాళ్లు చేస్తున్న ఆగడాలకు అడ్డూ అదుపులేకుండా పోయింది.సామాన్యుడి అవసరాలను ఆసరాగా చేసుకొని సమయానికి డబ్బు అప్పుగా ఇచ్చి వడ్డీల పేరిట ఆస్తులు లాక్కున్న ఘటనలు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఆ కేసులన్నీ కోర్టులలో తీర్పులు రాకముందే తిరిగి ఫైనాన్సియర్ల అవతారమెత్తిన ఖాకీల తీరుపై వార్త ప్రత్యేక కథనం...

**తోటి ఉద్యోగుల అవసరాలే:**
సహచర ఉద్యోగుల అవసరాలే అవకాశంగా కొంతమంది పోలీసులు వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నారు. జీతాల అకౌంట్‌లు తెలుసుకొని ఏటిఏం కార్డులు పెట్టుకొని నిర్వహిస్తున్న ఖాకీల వడ్డీ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులు లేకుండా అనధికారికంగా నిర్వహిస్తున్న ఫైనాన్స్ వ్యాపారంతో కొంతమంది కానిస్టేబుల్‌లు కోట్లకు పడగలెత్తారు. జిల్లా కేంద్రంలో ఏళ్ల తరబడిగా పాతుకుపోయిన సివిల్ కానిస్టేబుల్‌లు తో పాటు ఎఆర్ విభాగానికి చెందిన వారు ఏళ్ళతరబడిగా ఈ దందా కొనసాగిస్తున్నారు. ఎఎస్ఐ మోహన్ రెడ్డి ఘటన తర్వాత కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్న ఖాకీల వడ్డీ వ్యాపారం తిరిగి కొనసాగుతుంది...



2 లో..



2 లో..

## కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో.. చర్చలు జరపాలి

**మానవ హక్కుల వేదిక శాంతి చర్చల కమిటి చైర్మన్ జస్టిస్ చంద్ర కుమార్**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని మానవ హక్కుల వేదిక శాంతి చర్చల కమిటి చైర్మన్ చంద్రకుమార్ అన్నారు. శనివారం మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో జమ్మికుంట వినాయక గార్డెన్స్ లో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య అధ్యక్షతన శాంతి చర్చలను కోరుతూ సదస్సు నిర్వహించారు. శాంతి చర్చల కమిటి చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ సభలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యా, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు,

## కల్వచర్లలో దారుణం



**మహిళను ఇటుకతో కొట్టి చంపిన వైనం**

**మద్యం మత్తులో ఘటన..**

**రామగిరి , ప్రభాతవార్త**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో దారుణ హత్య చోటు చేసుకుంది. మహిళను సిమెంట్ ఇటుకతో తలపై కొట్టి దారుణంగా చంపిన ఘటన జిల్లాలో సంచలనం రేపింది. మద్యం మత్తులో నిందితుడు మహిళను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథన ప్రకారం.. మంచిర్యాల జిల్లా ఐబీ తాండూర్‌కు చెందిన మోటం తూర్పాటి సమ్మక్కను పత్తి కనకయ్య అనే వ్యక్తి హత్య చేశాడు. సమ్మక్క, కనకయ్యలు కల్వచర్లలోని బంధువుల ఇంటికి రాగా, శుక్రవారం రాత్రి కనకయ్యతో మద్యం మత్తులో మాట మాట పెరిగి క్షణికావేశంలో సిమెంట్ ఇటుకతో సమ్మక్క తలపై మోది హత్య చేసినట్లు తెలుస్తోంది.

2 లో..

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే.. లిఫ్ట్ చేయాలి



16లో...

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష**

# మళ్ళీ తెరపైకి పోలీస్ ఫైనాన్స్

**(మొదటి పేజీ తరువాయి..)**

**సీటు వదలని అక్రమార్కులు:**

ఇక వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వారిలో ఏళ్ళతరబడిగా జిల్లా కేంద్రంలో పనిచేసినవారే ఉండటం గమనార్హం.లూప్ లైన్ ఉద్యోగాల్లో ఉంటూ ప్రాధాన్యత లేని పోస్టుల్లో పని చేస్తున్నట్టు అధికారులను నమ్మించి అనధికార వ్యాపారం నిర్వహిస్తున్న అధికారుల దృష్టిలో పడటం లేదు. సివిల్ కానిస్టేబుళ్ళు ఈ దందాలో తక్కువే ఉన్నప్పటికీ, ఎఆర్ సిబ్బంది మాత్రం ఈ దందాలో బాగా ఆరితేరారు.వారికి ఎక్కువ బయటి ప్రపంచంతో సంబంధాలు ఉండకపోవడంతో వారు ఏం చేసిన పట్టించుకునేవారు లేరన్న ధీమాతో ఫైనాన్స్ వ్యాపారం నడుపుతున్నారు.ఒక సివిల్ కానిస్టేబుల్ అయితే అనతికాలంలోనే కోట్లకు పడగలెత్తాడు.

పోలీస్ పై అభిమానం అంటూ ఉద్యోగం వదిలిపెట్టి మళ్ళీ ఉద్యోగం తెచ్చుకున్న సదరు కానిస్టేబుల్ వ్యాపారంపై ఉన్నతాధికారులు అధికారులకు తెలిసిన చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇక పోలీస్ శాఖలోని కీలక విభాగంలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది నిరంతరం ఉన్నతాధికారి వద్ద ఉండే విభాగం కావడంతో ఎవరు ప్రశ్నించలేరన్న ధీమాతో ఫైనాన్స్ నడుపుతున్నారు.

**ఎటిఏం కార్డ్ లే గ్యారంటీ:**

తోటి ఉద్యోగుల అవసరాలే అవకాశంగా ఫైనాన్స్ లు నడుపుతున్న పోలీస్ లకు ఎటిఏం కార్డులే పూచీకత్తుగా పెట్టుకోవడం అక్కడ షరా మామూలే....జీతం పడే అకౌంట్ కు సంబంధించిన కార్డులు పెట్టుకొని అప్పు ఇచ్చి జీతం పడగానే వడ్డీ డబ్బులు తీసుకొని మరి, అసలుకోసం దబాయించడం కొత్త తరహా వ్యాపారానికి పోలీస్ లే తెరలేపినట్లు స్పష్టం అవుతుంది...

ఏది ఏమైనప్పటికీ జిల్లా కేంద్రం లో ఏళ్ల తరబడిగా పాతుకుపోయి నిర్విఘ్నంగా కొనసాగిస్తున్న పోలీసుల వడ్డీ వ్యాపారం ఉన్నతాధికారులు దృష్టి సారించి,సహచర ఉద్యోగుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దందా కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అసలు ఆ వడ్డీ వ్యాపారానికి ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తోంది...వడ్డీ రేట్లు 5 శాతం పై మాటే అని సమాచారం...ఇదంతా అనధికారికంగా జరుగుతున్నప్పటికీ ఎవరు కూడా నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోంది....

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

శాంతికాముకులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఉద్ఘాటించారు. ఈ సదస్సులో విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.... మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా, రాజ్యాంగం అమలై 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా ప్రజలకు కల్తి లేని ఆహారము, నీరు, గాలి దొరికే పరిస్థితి లేదన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆదివాసులకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులను కల్పించిందని, ఆ హక్కుల ప్రకారం వారు స్వయంపాలన అధికారం కలిగి ఉంటారని అన్నారు. అటువంటి గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వం ఏ పని చేపట్టదలిచినా వారి నిర్ణయానికి వ్యతిరేకంగా చేసే అధికారం లేదన్నారు. అయినప్పటికీ వాటిని స్వయంగా ప్రభుత్వమే ఉల్లంఘిస్తూ ఆదివాసుల హక్కులకు విఘాతం కలిగించటం ప్రజాస్వామ్య బద్ధం కాదన్నారు. రాజ్యాంగం ప్రజలందరికి గౌరవ ప్రదమైన జీవించే హక్కును వాగ్దానం చేసిందని అన్నారు. అది ఆదివాసులకు, మావోయిస్టులకు, పోలీస్ వారికి అందరికి వర్తిస్తుందని తెలిపారు. మేం శాంతి చర్చల కమిటీగా ఏర్పడి మావోయిస్టులకూ, కేంద్ర ప్రభుత్వానికి హింసను విడనాడాలని విజ్ఞప్తి చేశామని తెలిపారు. మావోయిస్టులు ఒక వారం వ్యవధిలో స్పందించి, మా వైపు నుండి తుపాకులు వినియోగించమని, చర్చల ద్వారా శాంతి ఏర్పడటానికి కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. మేము తుపాకులు వాడం, చర్చలకు సిద్ధంగా ఉన్నామని మావోయిస్టులు ప్రకటించి, నెల రోజుల నుండి వారు దానికి కట్టుబడి ఉంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం వారిని చుట్టుముట్టి చంపి వేయటానికి మరిన్ని బలగాలను పంపటం ఏ రకంగానూ ధర్మం కాదన్నారు. అది రాజ్యాంగ ధర్మం కాదని, నైతిక ధర్మం కాదని, ఆధ్యాత్మిక ధర్మం కూడా కాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి, వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి, బేషరతుగా మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. చర్చల సమయంలో మీరు ఏ రకమైన షరతులైనా పెట్టండి, కానీ చర్చలకు ముందు షరతులు పెట్టడం భావ్యం కాదన్నారు. వెంటనే కర్రెగుట్టలలో, ఛత్తీస్ ఘడ్ లో మోహరించిన బలగాలను మావోయిస్టులను చంపటానికి పంపకూడదని, చర్చల ప్రక్రియను ప్రారంభించాలని, అందుకోసం ప్రజలు, ప్రజాస్వామికవాదులు తమ గొంతును విప్పాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా వాటి రాజకీయ వైఖరులకు అతీతంగా ఈ సమస్యను శాంతియుతంగా మానవీయ మార్గంలో పరిష్కరించడానికి తమ వంతుగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి, ములుగూరి సదయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పింగిలి రమేష్, తక్కెళ్ళపల్లి రాజేశ్వర రావు, పొడేటి రామస్వామి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, సిపిఐఎం నాయకులు వాసుదేవరెడ్డి, మానవ హక్కుల వేదిక నాయకులు బదావత్ రాజు, టి. హరికృష్ణ, పందిళ్ళ రంజిత్ కుమార్, తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గుంటి సామ్రాజ్యం, మోహన్ లు, బిఎస్పి నాయకులు దొడ్డే సమ్మయ్య, డిటిఎఫ్ నాయకులు ఆవాల నరహరి, విద్యావేత్త పుల్లూరు సంపత్ రావు, విద్యార్థి సంఘ నాయకులు సజ్జు, ఇమ్రాన్ ఆవాల హరిబాబు, శిరీష, స్రవంతి , మానవ హక్కుల వేదిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తడగొండలో స్వచ్ఛతా హి సేవా అవగాహన, కార్యక్రమం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల 4వ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా 3వ రోజున " స్వచ్ఛతా హి సేవా " కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, వాలంటీర్లు పారిశుద్ధ్య పనుల్లో పాల్గొని గ్రామ పరిసరాలను శుభ్రపరిచి, గ్రామస్తులకు స్వచ్ఛతా ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా. మాధవి, డా. అరుణ్ బాబు, సహాయక అధ్యాపకులు డా. ప్రియ దర్శిని, డా. సతీష్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలిపేలా నినాదాలతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు గొప్పతనము తెలియచేస్తు ప్రజలను తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గ్రామస్తుల ముందు విద్యార్థులు వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) యొక్క ప్రాధాన్యత పైన నాటకం ప్రదర్శించారు.

# కార్యకర్తలను కాపాడుకుంటాం

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా వచ్చిన నమిండ్ల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి తెలిపారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్స్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ నిర్మాణ, సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ సామా జిక న్యాయానికి పెద్దపీట



వేస్తుందని, పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి, సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు. గడచిన కాలంలో ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని, ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, భగవాన్ రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మహిళా పట్టణ, మండల అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇల్లందకుంట, హనుమాన్ దేవాలయాల చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ చైర్మెన్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ, బ్లాక్ కాంగ్రెస్, కాంగ్రెస్ సేవాదళ్, సోషల్ మీడియా ఇంచార్జిలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్వచర్లలో దారుణ హత్య

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇరువురు చిత్తు పేపర్లు ఏరుకుంటూ బేరం నిర్వహిస్తారని రామగిరి ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు స్పష్టం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతురాలు సమ్మక్కకు భర్త లేక పోవడంతో కనకయ్యతో కలిసి ఉంటున్నట్లు తెలుస్తోంది. ఆమెకు ముగ్గురు పిల్లలుండగా, కనకయ్యకు భార్య, పిల్లలు ఉన్నారు.

# విద్యుత్ భద్రత పై అవగాహన కార్యక్రమం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



విద్యుత్ ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించడం అత్యంత అవసరం అని హుజురాబాద్ డివిజనల్ ఇంజినీర్(ఆపరేషన్స్) ఎస్. లక్ష్మారెడ్డి, డివిజనల్ ఇంజినీర్ టెక్నికల్, సేఫ్టీ ఆఫీసర్ ఉపేందర్ లు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్లో విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది, వినియోగదారులు విద్యుత్ సంబంధిత ప్రమాదాలకు దూరంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. విద్యుత్ తో పని చేసే సందర్భాల్లో ఆచరించవలసిన భద్రతా మార్గదర్శకాలను పాటించాలని, వాటి వల్ల ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని వారు అన్నారు. అధికారులు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఈ సందర్భంగా వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్, పలువురు సబ్ డివిజన్ అసిస్టెంట్ ఇంజినీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తి తో హక్కుల కోసం పోరాడుదాం

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త:**



మేడే ఉత్సవాల్లో భాగంగా అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ఎఐసిటియు జమ్మికుంట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కొత్తపల్లిలో మేడే జెండాను కార్మిక నాయకుడు వలిపిరెడ్డి లింగస్వామి ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ సరోజ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర బిజెపి ప్రభుత్వం కాలరాయాలని, అనేక కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకుని వచ్చిందని, పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడులు గా మార్చి సంఘటిత, అసంఘటిత కార్మికులను దోపిడి చేస్తున్న తీరుకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తి తో పోరాడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంద భద్రయ్య, వల్లెపు నవిత, వలిపి రెడ్డి లక్ష్మి, పిట్టల తిరుపతి, ఎండి. అఫ్జల్, ఆడెపు రాజనర్సు, పి. మహేష్, పిట్టల సుజాత, శనిగరపు లత, లత, శారద, సునిత, సిహెచ్ శ్రీనివాస్, యం. శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట నూతన తహశీల్దార్ రాజును సన్మానించిన ఏఎంసి చైర్ పర్సన్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజును శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న – సదానందం, ఆర్తిదారుల సంఘం, దాడ్వాయిల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డ శ్యాం కుమార్, కందాల తిరుపతి, ఆర్తిదారులు మర్రి రాంరెడ్డి, ఎగిత అశోక్, మర్రి తిరుపతి, గుత్తి కుమార్, గౌడ శ్రీనివాస్, కొండూరి రవీందర్, సతీష్, శ్రీనివాస్, మోహన్, పాపిరెడ్డి, ఆర్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య యత్నం కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

**అరెస్ట్ వివరాలను వెల్లడించిన గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



మే 02న గోదావరిఖని వన్‌టౌన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో చీమల తిరుపతి అనే వ్యక్తిపై జరిగిన హత్య యత్నం కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. ఈ కేసులో ప్రశాంత్‌నగర్‌కు చెందిన రాగుల రాజశేఖర్, బోనగిరి రాకేష్‌ను అరెస్ట్ చేసినట్లు, వీరి వద్ద నుంచి కత్తులు, బైక్ నెంబర్, రక్తం మరకలు ఉన్న బట్టలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తిరుపతిపై దాడికి పాల్పడి పారిపోగా, నిందితులను పట్టుకోవడం కోసం వన్‌టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డితో కలిసి ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకునేందుకు క్రమంలో గోదావరి నది వద్ద గల సమ్మక్క సారాలమ్మ గద్దెల వద్ద ఉన్నారనే నమ్మదగిన సమాచారం మేరకు అక్కడకి వెళ్లగా, పోలీసు వారిని చూసి బైక్‌పై పారిపోవడానికి ప్రయత్నం చేస్తుండగా, వారిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి ముగ్గురికి నేర చరిత్ర ఉందని, వీరు ముగ్గురు 2021లో ప్రశాంత్ నగర్‌కు చెందిన బండారి మొగిలి హత్య కేసులో నిందితులని, జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదల అయ్యారని, ఆ కేసు ట్రయల్‌కు వస్తోందని, దీంతో ప్రధాన నిందితుడి తిరుపతి వద్దకు వెళ్లి కేసు రాజీ పడదామని మిగతా రాజశేఖర్, రాకేశ్‌లను అడగగా, కేసు కొట్టుడుపోతుందని, కేసు రాజీ అవసరం లేదని తిరుపతి రాజీకి ఒప్పుకోలేదని తెలిపారు. ఈ విషయంలో ముగ్గురి మధ్య విభేదాలు ఏర్పడ్డాయని, గత మూడు రోజుల నుండి మాట్లాడదామని పిలిచిన తిరుపతి స్పందించకపోవడం, ఈ కేసులో శిక్ష పడితే తమ జీవితం నాశనం అవుతుందని, కుటుంబం ఇబ్బందులు పడతాయని తెలిపిన తిరుపతి రాజీకి ఒప్పుకోకపోవడంతో తిరుపతిని హత్య చేస్తే గతంలోని హత్య కేసు నుండి తప్పించుకోవచ్చు అనే ఆలోచనతో ఈ క్రమంలో శుక్రవారం తిరుపతి నడుపుతున్న ఎస్‌ఎం ఆన్‌లైన్ సెంటర్ వద్దకు వచ్చి తిరుపతిపై కత్తులతో దాడి చేసినట్లుగా తెలిపారని, వెంటనే నిందితులను పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

# సింగరేణి క్లర్క్ పరీక్ష నిర్వహించి వెంటనే ఖాళీలు భర్తీ చేయాలి

**ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి యాజమాన్యం 360 ఖాళీలతో క్లర్క్ నోటిఫికేషన్‌ను మార్చి 14, 2024న ఇచ్చిందని, మళ్లీ దీన్ని సవరణ చేసి జనవరి 10, 2025న నోటిఫికేషన్ ఇచ్చారని, కానీ జూనియర్ జూనియర్ అసిస్టెంట్ క్లరికల్ గ్రేడ్ పరీక్ష గత ఒక సంవత్సరం నుంచి వాయిదా పడుతూ వస్తోందని ఎఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్ అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలోని ఎఐటియుసి యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇప్పటికే డిపార్ట్మెంట్‌లలో క్లర్క్‌ల కొరత తీవ్రంగా ఉందని, ఈ సంవత్సర కాలంలో చాలా మంది క్లర్క్‌లు మెడికల్ బోర్డు ద్వారా, సూపరేనువేషన్ ద్వారా ఉద్యోగ విరమణ పొందారని, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న క్లర్క్‌లు రెండు సీట్లకు ఒక్కరే నిర్వహించడం వలన అధిక పనిభారంతో తీవ్రంగా కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే కార్మికులకు సంబంధించిన ప్రమోషన్‌లు, వారసత్వ ఉద్యోగాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులు ఆలస్యం కావడం వలన కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని, క్లర్క్‌ల స్థానంలో జనరల్ అసిస్టెంట్‌లను వాడుతూ వారికి ఏవిధమైన యాక్టింగ్ ఇవ్వకపోవడం వలన వారు కూడా ఆర్థికంగా నష్టపోవడం, ఏవిధమైన ప్రమోషన్స్ లేకుండా కూడా నష్ట పోతున్నారని



తెలిపారు. పరీక్ష ద్వారా ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను భర్తీ చేయడం వలన డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఉన్న ఒత్తిడి తగ్గుతుందని, వెంటనే క్లర్క్ పరీక్ష నిర్వహించి, రిక్రూట్మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు అన్నారావు, శ్యాంసన్, సాంబ శివ రావు, రవి కుమార్, సంపత్, మహేందర్, సిహెచ్. మహేందర్, రాజ్‌కుమార్, రవీందర్ తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ఎంఈఓ సిరిమల్ల మహేష్**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాల లోనే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి మల్ల మహేష్ అన్నారు శనివారం ఆయన కూనారం వేసవి బడి కేంద్రాన్ని సందర్శించారు. పిల్లల్ని ప్రశ్నలు అడుగుతూ సమాధానాలు రాబట్టారు. పిల్లలతో పాటు నేల మీద కూర్చొని వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల కోసం ప్రతి ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని, పిల్లలకు నమ్మకంగా ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లల్ని అద్భుతంగా తయారు చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలు ఇటీవల వెలువడిన ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబరచి మండలంలోనే టాపర్లుగా నిలవడం ఇందుకు చక్కని ఉదాహరణ అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా పిల్లల్ని తమ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదించాలని ఎంఈఓ మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వాలంటీర్, పిల్లలు, పలువురు పాల్గొన్నారు

## జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోన్నాయిలెంకం శివరామకృష్ణ స్థానిక మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ పత్రిక విలేకరులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం మాట్లాడుతూ పత్రికా విలేకరులు నిజాన్ని నిర్భయంగా రాయాలని అన్నారు. ఎక్కడో జరిగిన సమాచారాన్ని మన కళ్ల ముందు కనిపించే విధంగా చేసేవారే పత్రికా విలేకరులని వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రమోళి ప్రధాన కార్యదర్శి సిద్దం సదానందం పటేల్. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రావి కోటేశ్వర్ లింగం,వీరగోని రమేష్ గౌడ్, అనుముల అనంతరెడ్డి, శ్రీమంతుల కొండాల్ చారి,మేకల మల్లేష్ యాదవ్, మెట్టు మధుకర్,గాదర్ల వెంకటస్వామి, జీలకర రమేష్, మేడి దేవేందర్, అశోక్,వడ్లూరి రాజేశ్వరరావు,వోడ్నాల అజయ్. రామగళ్ళ సురేష్ లు ఉన్నారు.

## ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధూప దీప నైవేద్య పథకాన్ని తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగిన దేవాలయాలకు వర్తింపజేస్తారుఈ పథకం కింద ఎన్నికయిన ఆలయాలకు నెలకు రూ. 4 వేలు ధూప దీప నైవేద్యం కోసం, రూ. 6 వేలు అర్చకునికి గౌరవ భృతి చెల్లిస్తారు.ఈ పథకం కోసం దరఖాస్తుదారులు పూర్తి చేసిన అప్లికేషన్లను పాత జిల్లా సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆఫీసులో 24/5/2025లోగా సమర్పించాలి.అప్లికేషన్లను ఎండోమెంట్ వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోగలరు.

# నేరాలు-దారుణాలు

## ఇంటికి చేరిన గల్ఫ్ మృతదేహం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని తొంబరావుపేట గ్రామానికి చెందిన గడ్డం నర్సారెడ్డి 53 సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఏప్రిల్ 6 న మృతి చెందాడు..నర్సారెడ్డి మృతదేహం శనివారం ఇంటికి చేరింది. ఆర్థికంగా అంతంత మాత్రం గానే కాలం వెల్లదీస్తున్న ఆ కుటుంబానికి పెద్దదిక్కు అయినా నర్సారెడ్డి గల్ఫ్ దేశంలో మృతి చెందడంతో ఆ కుటుంబం ప్రధాన ఆధారాన్ని కోల్పోయింది. నర్సారెడ్డి కి భార్య, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న కూతురు ఉన్నారు.ప్రభుత్వం 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘనాయకులు గ్రామస్తులు కోరారు.

## విషపు కీటకం కుట్టగా వృద్ధ మహిళ మృతి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో వృద్ధ మహిళ గాండ్ల రాజమ్మ వయస్సు 70 సంవత్సరాలు ఆమెను ఏదో విషపు కీటకం కుట్టగా కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించినదని ఆమె కుమారుడు గాండ్ల సమ్మయ్య 52 సంవత్సరాలు ఓదెల గ్రామం అను అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కిషన్ తెలిపినారు

## మృతి చెందిన పంచాయతీ కార్మికుని కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఇసుక లారీ ఢీకొని మృతి చెందిన సబ్బితం గ్రామ పంచాయతీ కార్మికుడు ఎడెల్లి నర్సయ్య కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎంపిఓ, ఎంపిడిఓ, డిపిఓలకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామంలో విధులకు వెళ్లి తిరిగి వస్తుండగా మంథని వైపు ఇసుక లోడ్‌తో లారీ ఢీకొనడంతో పంచాయతీ కార్మికుని తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారని అన్నారు. నరసయ్య డ్యూటీలోనే లారీ యాక్సిడెంట్ జరిగే చనిపోయాడని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనీ పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి ఖాజా, నాయకులు ఎండి.ముస్తఫా, మామిడిపల్లి తిరుపతి, కట్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

## డిజిఎంకు సమ్మె నోటీసు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ1 పర్సనల్ డిజిఎం కిరణ్ బాబుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీ 1 డివిజన్ కమిటీ నాయకులు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ చేయకూడదని, కమర్షియల్ మైనింగ్ రద్దు చేసి ప్రభుత్వం ఆధ్వర్యంలో నడపాలని, సింగరేణికి కొత్త బ్లాకులు కేటాయించాలని, పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ రద్దు చేయాలని, కోల్ ఇండియా నుండి బొగ్గు పరిశ్రమను విడగొట్టే ఆలోచన మానుకోవాలని, గ్రాట్యూటి 20 లక్షలు 01.01.2017 నుండి వర్తింప చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 బ్రాంచ్ అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, తోట నరహరి రావు, అన్నబోయిన శంకర్, నంది నారాయణ, పెద్దపల్లి శశి కుమార్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయనిది పేద మధ్య తరగతి ప్రజలకు వరం...

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి సహాయనిది పేద మధ్యతరగతి ప్రజలకు వరమని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ముందుగా కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన చైర్మన్ ఛాంబర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ. 7 లక్షల 35 వేల 500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



సామాన్యులకు అండగా కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం వుండాలని కోరుతూ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్, కార్యదర్శి కొంపెల్లి సురేష్ లను, కార్యవర్గ సభ్యులను స్వేచ్ఛ సామాజిక సంస్థ పక్షాన ఘనంగా సన్మానించారు. శనివారం సి ప్రభాకర్ గ్రంథాలయంలో స్వేచ్ఛ సాహిత్య సామాజిక సంస్థ అధ్యక్షులు రాస భూమయ్య అధ్యక్షతన జరిగిన ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి పట్ల ప్రగాఢ విశ్వాసంతో ముందుకు వెల్లుతారని దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగంలో కల్పించిన హక్కుల ప్రకారం కోర్టులో న్యాయం జరగలంటే లాయర్ల దే కీలక పాత్ర అన్నారు. కోరుట్లలో నిర్మాణం అవుతున్న కోర్ట్ సొంత భవనాన్ని తొందరలో అందుబాటులోకి తేవాలని నూతన కమిటీని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చెన్న విశ్వనాథం, వొటారికారి శ్రీనివాస్, బద్ది నర్సయ్య, కడకుంట్ల సదాశివ్, గొనె సదానందం, పషియెద్దిన్, నాగనిర్మల, రాసబత్తుల రాజశేఖర్ సంస్థ నాయకులు రుద్ర నాగరాజు, రాస గౌతం, శ్యామ్ సుందర్, భూపెల్లి నగేష్, ముల్క ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

కోరుట్ల, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీసీ కులగణన నిర్వహించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న చారిత్రక నిర్ణయానికి స్వాగతిస్తూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నంది చౌరస్తా వద్ద మోడీజీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ బీసీల హక్కులను గుర్తించి గౌరవ ప్రధాని మోదీ గారు తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రజల నుండి అభినందనలు అందుకుంటుందన్నారు. అన్ని వర్గాల పట్ల సమాన దృష్టి కోణం కలిగిన నాయకుడు కేవలం నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాశివ్, జిల్లా నాయకులు సుధా వేణి మహేష్, ఇందూరు తిరుమలవాసు, కస్తూరి లక్ష్మీ ్మనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్, మాజీ కౌన్సిలర్ మాడవేని నరేష్, ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి, కైరంకొండ రాజగంగాధర్, మేకల గణేష్, తోట రాజేష్, అక్మల్ తాహెర్, తోట దుర్గాప్రసాద్, ఓం ప్రకాష్, ముల్క మణిరాజ్, గిన్నెల శ్రీకాంత్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో స్పెషల్ డ్రైవ్

కోరుట్ల, ప్రభాతవార్త :



జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు, త్రిబుల్ రైడింగ్ సెల్ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ వాటిపై ప్రత్యేక డ్రైవ్ ను స్థానిక నంది విగ్రహం, కల్లూరు రోడ్డు బస్టాండ్ చౌరస్తా ప్రదేశాలలో టీములుగా ఏర్పడి వాహనాల తనిఖీని నిర్వహించి నలభై వాహనాలు సీజ్ చేశారా. ఈ తనిఖీల్లో స్థానిక కోరుట్ల సీఐ సురేష్ బాబు, కోరుట్ల కథలాపూర్ ఎస్ఐలు శ్రీకాంత్, రామచంద్రం, నవీన్ కుమార్, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి

కథలాపూర్ ప్రభాతవార్త



దులూర్ గ్రామ బి ఆర్ఎస్ నాయకులు మిట్టపల్లి గంగారెడ్డి నీ, వేములవాడ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శనివారం పరామర్శించారు, కాగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగారెడ్డి గాయపడగ హాస్పిటల్ కి వెళ్లివివరాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

# ముదిగొండ మండలం లో పర్యటించిన భట్టి

ముదిగొండ ప్రభాతవార్త:

శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభం, విగ్రహాల ఆవిష్కరణ

కథలాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని దుంపేట గ్రామంలో గల శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో నూతనంగా గణపతి, పార్వతి దేవి, సూర్య భగవానుడు, నాగేంద్రుడు, నందీశ్వరుడు, శివ పంచయతన సహిత ధ్వజస్తంభ ప్రతిష్ట శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు, ఆలయ ఆవరణలో యాగం నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభానికి చిలివేరి సంగయ్య అమృత, చిలివేరి గంగా సాగర్ హరిత, చిలివేరి సతీష్ వీణ, ఆకుల రాజేష్ మంజుల దంపతులు దాతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వామన్, వీడీసీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ


కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన ఇరువురు ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు మృతుల కుటుంబీకులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన బెజ్జారపు శ్రీనివాస్ చెప్యా ల నరేష్ లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మృతుల స్వగృహాలలో ఆయా కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, తిరుమల గంగాధర్, మాజీ కె డీసీసీ బి డైరెక్టర్ నాగునూరి గంగాధర్ గౌడ్, ఏలేటి పుల్లారెడ్డి, బెజ్జారపు వెంకటస్వామి తదితరులున్నారు.

# బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్ ప్రభాతవార్త



మండలం లోని చింతకుంట గ్రామానికి చెందిన గజా ప్రభాకర్ కుమారుడు గాజా బ్రహ్మానంద స్వామి శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మరణించగా, ఆ కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. శనివారం వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని, చిన్న వయసులో వారి అకాల మరణం బాధాకరమని అన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, పుంద్ర నారాయణరెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు . కట్ట శంకర్. గాజ రాజిరెడ్డి తదితరులున్నారు. ట

# జగిత్యాల వార్త



## ప్రభుత్వ విప్,ఎంఎల్ఏ లను కలిసిన ఉద్యోగ జెఏసి నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





టీజీఈ జెఎసి కేంద్ర సంఘం సూచనల మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా శనివారం టీజీఈ జెఎసి జగిత్యాల జిల్లా పక్షాన, ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని జగిత్యాల శాసనసభ్యులు డా. యం. సంజయ్ కుమార్ ని, వారి వారి క్యాంపు కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి, ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, ప్రయోజనాలకు సంబంధించి (57) అంశాలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించి, సుదీర్ఘంగా చర్చించి, ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లు ప్రభుత్వంతో చర్చించి, పరిష్కరించుటకు కృషి చేయాలని ఎంప్లాయిస్ జే ఏ సి జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు కోరినారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎంఎల్ఏ డా. సంజయ్ కుమార్ లు మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తప్పకుండ తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ధర్మపురి తహసీల్దార్ కృష్ణ చైతన్య, కో చైర్మన్లు ఎండీ. వకీల్, మచ్చ శంకర్, చంద్రయ్య, ఎన్నం రామ్ రెడ్డి, గంగరాజం, హరి అశోక్ కుమార్, తుంగూరి సురేష్, గంగ నర్సయ్య, అత్తినేని శ్రీనివాస్, డిప్యూటీ కన్వీనర్ లు అమరేందర్ రెడ్డి, మామిడి రమేష్, కో కన్వీనర్ లు యాల్ల అమర్నాథ్ రెడ్డి, వేణు, నరేందర్, సతీష్, నాయకులు సాహెద్ బాబు, మహమూద్, అశోక్ రాజు, రాజేందర్ రెడ్డి, మమత, రవీందర్, , రాజేశం, మధుకర్, రఘుపతి యాదవ్, మ్యాన పవన్, బన్న, విశ్వనాథం, శ్రీనివాస్, భూమ్ రెడ్డి, సతీష్ కుమార్, శ్రీకాంత్, శివ ప్రసాద్, రాజన్న, రాజేష్, గంగాధర్, దేవయ్య, నాగరాజు, జనార్దన్, డా. వేణుగోపాల్,గణేష్, సంజయ్, ప్రశాంత్, ఉద్యోగులు హాజరైనారు.

## హోంగార్డ్ రామచంద్రంకు ఆత్మీయ వీడ్కోలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పోలీస్‌శాఖలో హోంగార్డ్‌గా గత 34 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న రామచంద్రంను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు .సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వేణు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈ నెల 4వ తేదీన(ఆదివారం)నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతిస్తారని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు జగిత్యాల జిల్లా పరిధిలో 2 పరీక్షా కేంద్రాలలో 768 అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల లోనికి అభ్యర్థులు ప్రవేశించేందుకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష గదికి వెళ్లే ముందు బయోమెట్రిక్ అటెండెన్స్, రిజిస్ట్రేషన్, తనిఖీ ప్రక్రియ ఉంటుంది కాబట్టి మధ్యాహ్నం1:30 లోగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డులో ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అడ్మిట్ కార్డుకు అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అప్డేటెడ్ ఆధార్ కార్డును తీసుకురావాలన్నారు. లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐడి ప్రూఫ్ ను అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలన్నారు. దివ్యాంగులు ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు పెన్సిళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు పెన్నులను అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హనుమాజీపేట గ్రామంలో ఏఈజీఎస్ నిధులు 15 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి పాలెపు రాజేంద్రప్రసాద్ మాజీ సర్పంచ్ బొడ్డు దామోదర్ మహేష్ మధు తదితరులు ఉన్నారు.

## ఎస్.ఎస్.సి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పి హెచ్ ఎస్ హై స్కూల్ లో ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పిజ్జాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేసినందుకు ప్రధానోపాధ్యాయులు సంఘ నపట్ల నరసింహామూర్తి తెలియజేశారు. పదవ తరగతి ఫలితాల లోబీర్పూర్ మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాలలో మొదటి ర్యాంక్ కే.అమూల్య 580 , అశ్విత 561 ,ఎం.శ్రీహిత 551, మార్కులు సాధించడం చాలా అభినందించదగిన విషయం అని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపినారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, నాయకులు సుషిన్ ,హరీష్,ఉపాధ్యాయులు ధరణి, రఘుపతి, మంజునాథ్, ప్రజుల ,గౌతమి, గంగారాం,మంగ,ఉమ,తదితరులు పాల్గొ న్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శనలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామం లో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు ఈ సందర్భంగా పరిసరాలు పరిశుభ్రత పై మాదకద్రవ్యాల నివారణకు ఆరు గ్యారంటీలు పైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో హాజరైన కళాకారులు పరశురాం మహిపాల్ మల్లిక్ తేజ రాజేందర్ ప్రవీణ్‌రమేష్ పోచయ్య అశోక్ రాజ్ కుమార్ సురేష్ రర్యాజేశ్వరీ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోటి రూపాయల నిధుల మంజూరు పత్రాన్ని అందజేసిన కల్వకుంట్ల కవిత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోతే శివారులో గల నవదుర్గ ఆలయ అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు నిధుల మంజూరు పత్రాన్ని నవదుర్గ సేవా సమితి సభ్యులకు జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో అందజేసిన జగిత్యాల కల్వకుంట్ల కవిత జగిత్యాల జిల్లా అభివృది కి ఎల్లప్పుడు పాటు పడతానన్నారుఅమ్మవారి దయ అందరిపై ఉండాలని కోరుకుంటూ నిధులు మంజూరు చేసినందుకు కల్వకుంట్ల కవిత కు జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ నవదుర్గ సేవా సమితి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్ అంగారి నాగరాజు బుస ఉమాపతి అనుమల్ల వాసు అంగారి విజయ్ కుమార్ సిరపురపు జితేందర్ గుండేటి వెంకట రమణ అనుముల చంద్రం తదితరులు పాల్గొన్నారు



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామానికి చెందిన పడిగేల మల్లారెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన గర్వంధ తిరుపతి గౌడ్ భార్య రాజేశ్వరి అనారోగ్యం తో మరణించగా లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన ఎడమల రఘుపతి రెడ్డి ప్రమాద వశాత్తూ గాయపడి రెండు కాళ్లు ఫ్రాక్చర్ కాగా వారిని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి పాలెపు రాజేంద్ర ప్రసాద్ తురక రాజి రెడ్డి చెరుకు జాన్ రాజయ్య కిషోర్ నాగిరెడ్డి గంగారెడ్డి బొడ్డు దామోదర్ సత్తి రెడ్డి పురిపాటి రాజిరెడ్డి చంద్ర రెడ్డి కొండల్ రెడ్డి రవి నక్కహరీష్ మధు శేఖర్ గంగారెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు

## జిల్లా వైద్య అధికారి సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్‌లతో వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ జి.అన్నప్రసన్న కుమార్ జిల్లాలోని శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కీటకజనిత వ్యాధుల నియంత్రణ, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపైదిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు బి.శ్రీరాములు,డాక్టర్ కెవి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.రాజ మౌళి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

### జువ్వాడి కృష్ణారావు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షపాతి అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రం తోపాటు కేశపూర్, కొత్తూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం సందర్శించిన సందర్భంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైస్ మిల్లర్ల కొమ్ముకాస్తూ క్వింటలు ధాన్యం తూకం వేస్తె ఏడు నుంచి పది కిలోలు తప్ప తాలూపేరు తో కటింగ్ చేసేదని డబ్బులు కూడా సకాలంలో చెల్లించేది కాదని, కానీ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు సకాలంలో డబ్బులు ఖాతాలో వేస్తుందని తూకం వేసిన మూడు రోజులకే డబ్బులు చెల్లిస్తున్నదని, అలాగే సన్నాళ్లకు కూడా వారం రోజుల్లోపు బోనస్ కూడా చెల్లిస్తున్నదని అన్నారు. కృష్ణారావు వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, వెంకట్ రామరాజు, రాజశేఖర్, బూస రాజేశ్వర్, పురుషోత్తం, గంగాధర్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేందర్, ప్యాక్స్ సీఈఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి గౌతమ్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



గ్రామాల్లో చేస్తున్న ఈజీఎస్ పనులు ఇంకుడు గుంతల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జగిత్యాల ముఖ్య కార్యనిర్వహణ అధికారి గౌతమ్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలంలో ఆకస్మికంగా ఆయన తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శులతో శనివారం రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో చేపడుతున్న ఇంకుడు గుంతలు పనులు ఏ విధంగా నడుస్తున్నాయి ఎంతవరకు వచ్చాయి. ఉపాధి హామీ పనులు గ్రామాల్లో వాటర్ సప్లై శానిటేషన్ తదితర భాగాలపై పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. అంతే కాకుండా ఆయన పలు సూచనలు పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శిధిల వ్యవస్థలో ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఆయనతోపాటు ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీఓ రామరాజు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## కుల,జన గణన ఆమోదం హర్షణీయం

### బిజెపి మండల అధ్యక్షుడు రాజపాల్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



దేశ వ్యాప్తంగా కుల,జన గణనకు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆమోదం తెలపడం హర్షనీయం అని బీజేపీ మండల అధ్యక్షుడు కొమ్ముల రాజపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లుల్ల గ్రామంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి శనివారం పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఇటీవల కేంద్ర క్యాబినెట్ దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణనకు కూడా ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని,దేశంలో ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు లబ్ధి చేకూర్చే విధంగా భారత ప్రభుత్వం చేయబోయే కులగనన సర్వే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బత్తిని శంకర్ గౌడ్, జంగిటి శ్రీధర్,ఎలేటి శ్రీనివాస్,క్యాస సురేష్,ఆకుల శ్రీనివాస్, చింతకుంట దేవేందర్,చిలువేరు మల్లేష్, గాజవేని మహేష్,కొట్టాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో భర్త రిమాండ్

### -కేసును చేదించిన పోలీసులు

### -కేసు వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పి రఘు చందర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన అవుదుర్తి మమత హత్య కేసులో నిందితుడైన తన భర్త మహేందర్ ను శనివారం రోజున పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడైన మహేందర్ కు మృతురాలు మమతకు దాదాపు 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగినదని కానీ వారికి ఇప్పటివరకు సంతానం కలగలేదని సంతానం, కుటుంబం ఆర్థిక విషయంలో గత కొన్ని రోజుల నుండి మృతురాలికి నిందితునికి మధ్య గొడవలు జరుగుతున్నాయని ఈ విధంగా నిందితుడైన మహేందర్ మద్యం తాగుడుకు బానిసై అప్పులయ్యాడని ప్రతిరోజు మద్యం తాగి వచ్చి మృతురాలిని పెళ్లి సమయంలో కట్నం తక్కువ ఇచ్చారని ప్రతిరోజు వేదించేవాడని అంతేకాకుండా నిందితుడైన మహేందర్ తో పాటు కుటుంబ సభ్యులు అయినా అవుదుర్తి వజ్రవ్వ, తండ్రి లక్ష్మణ్, తమ్ముళ్లు అవుదుర్తి అనిల్, అవుదుర్తి వెంకటేశ్ లు కూడా మృతురాలితో పెళ్లి సమయంలో తక్కువ కట్నం తెచ్చావని పిల్లలు కూడా కావడంలేదని వేధించే వారని అన్నారు. నిందితుడు ఏ పని చేయకపోవడం వలన ఆర్థిక భారం ఎక్కువ కావడంతో మృతురాలు కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ షాపింగ్ మాల్ లో ఉద్యోగం చేసేదని ఆ డబ్బులను కూడా నిందితుడే తీసుకునేవాడని ఈ విషయంలో గత 20 రోజుల క్రితం గంగాధర మండలం మల్లాపూర్ గ్రామం లో పంచాయతీ కూడా జరిగినట్లు ఆ పంచాయతీలో మృతురాలిని బాగా చూసుకుంటా అని చెప్పి నిందితుడు కరీంనగర్ లోని తన కిరాయి ఇంటికి తీసుకొని వెళ్ళాడని తెలిపారు. నిందితుడైన మహేందర్ తన అప్పులు తీర్చేందుకు మృతురాలి మెడలో గల బంగారు పుస్తెల త్రాడును ఇవ్వమని అడగగా మృతురాలు పుస్తెలతాడు తన తల్లి పెట్టారని ఇవ్వనని నిరాకరించడంతో నిందితుడైన మహేందర్ మృతురాలిని చంపితే పుస్తెలతాడు తీసుకోవచ్చు అని పథకం వేసి మృతురాలిని గత నెల 26వ తేదీన వేములవాడ, నల్లగొండ దైవదర్శనాలకు వెళ్ళదామని నమ్మించి దైవదర్శనాల అనంతరం కొడుమ్యాలలోని తన ఇంటికి తీసుకొచ్చి మృతు రాలిని త్రాడుతో మెడ చుట్టూ బిగించి చంపి మృతురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు సృష్టిం చేందుకు త్రాడును ఇంటి స్లాబ్ కు గల ఇనుప హుక్ కి కట్టి మృతురాలు మెడలో పుస్తెలతాడు తీసుకొని వెళ్లి గంగాధర మండలంలోని ముత్తూట్ ఫైనాన్స్ నందు గోల్డ్ లోన్ తీసుకొని అట్టి డబ్బులతో తన అప్పులు తీర్చుకున్నాడని తెలిపారు. నిందితుడైన మహేందర్ పోలీస్ కేసు అయిన విషయం తెలిసి పారిపోదామని తన మోటార్ సైకిల్ పై పారిపోతుండగా మండలంలోని చెప్యాల ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. శనివారం రోజున నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## మెట్‌పల్లి వార్త



## నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్యలు

### ఎస్.ఐ కిరణ్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి, పరిసర గ్రామాల ప్రజలు నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ కిరణ్ కుమార్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ..మెట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వాహనదారులు తమ వాహనాలకి ముందు,వెనుక సరియైన నంబర్ ప్లేట్ లను సోమవారం లోపు అమర్చుకోవాలని,ఒకవేళ నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడిపినట్లు అయితే, అట్టి వాహనాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని,అలాగే హెల్మెట్ దరించని వారికి,ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్ చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. అలాగే మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోనే అవకాశం ఉన్నందున మైనర్ల తల్లిదండ్రులు ఈవిషయాన్ని గమనించాలని,రోడ్డు సేఫ్టీ నిబంధనలు ప్రజలందరూ పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ వారికి సహకరించగలరు అని విజ్ఞప్తి చేసారు.

## అంతర్జాతీయ బుద్ధ శాంతి అవార్డు అందుకున్న నరహరి

మెట్‌పల్లి,ప్రభాతవార్త:






మైత్రి పీస్ ఫౌండేషన్ గౌహతి వారి ఆధ్వర్యంలో మెటుపల్లి మండలంలోని ఆత్మ కూర్ గ్రామానికి చెందిన,శ్రీ మా కామాఖ్య ఆసుపత్రి (జగిత్యాల) ఎం.డి.శ్రీగద్దె నరహరి అంతర్జాతీయ బుద్ద శాంతి అవార్డు,గౌరవ్ శ్రీ సమ్మాన్ 2025 అవార్డ్ ను అస్సాం రాష్ట్రంలో గౌహతి లో శుక్రవారం రాత్రి ఆరాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య చేతుల మీదుగా అందుకున్నారు. ఈఅవార్డులనుగత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలోని వివిద రంగాలలో సేవలను అందించిన వారికి ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. అవార్డులు అందుకున్న వారు వైద్య,విజ్ఞాన శాస్త్రంలో,అంతరిక్ష శాస్త్రం వరకు,పరిశోధన రంగం నుండి వ్యాపార సెటప్ వరకు ప్రతిచోటా మానవ ప్రపంచం మెరుగైన భవిష్యత్తును,మంచి రేపటిని నిర్మించడానికి తీవ్రంగా కృషి చేయడంలో భాగంగా వీరి సేవలను కొనియాడారు. మెరుగైన భవిష్యత్తు ప్రపంచాన్ని సెట్ చేయడానికి, వ్యక్తులు, ప్రభుత్వేతర సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వాధినేతలు,రాజకీయ,మత పెద్దలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఈవ్యక్తుల అసాధారణ చొరవకు వందనం అని ఫౌండేషన్ సీనియర్ సభ్యులు అన్నారు. ఈసందర్భంగా ఆత్మకూర్ గ్రామానికి చెందిన శ్రీగద్దె నరహరి రెండవ సారి అవార్డు అందుకోవడం గర్వించదగ్గ విషయమని ఆత్మకూర్ గ్రామస్తులు,పలువురు రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్వాని రెస్టారెంట్‌కు రూ.10వేల జరిమానా

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు ఎన్టీపీసీ ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డులో గల శాన్వి ఫ్యామిలీ రెస్టారెంట్‌కు రూ.10వేల జరిమానా విధించారు. శనివారం వివిధ చోట్ల ప్రజారోగ్య విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు. శాన్వి రెస్టారెంట్‌లో తనిఖీ చేసిన అధికారులు నాణ్యత లేని ఆహార పదార్థాలు గుర్తించి 10వేల రూపాయల జరిమానా విధించారు. అదేవిధంగా నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న చంద్రబాబు కాలనీలోని దేవేందర్ కిరాణంకు 2 వేల రూపాయలు జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధూకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## కేంద్ర ప్రభుత్వం కులగణన మీద తీసుకున్న నిర్ణయం సంచలనం

టౌన్ ప్రభాత వార్త

కంద్ర ప్రభుత్వం కుల గానం మీద తీసుకున్న నిర్ణయం సంచలనం బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి అన్నారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఏదైతే సంచలన నిర్ణయాలు భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కులగణన మీద తీసుకున్న నిర్ణయం సంచలనం అన్నారు . స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా గత 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కులగణన చేయలేదు అన్నరు.1931 లోనే బ్రిటిష్ ప్రభుత్వం కులగణన చేస్తే మళ్ళీ ఇప్పుడు బిజెపి ప్రభుత్వం చేపడుతోంది.కులగణన నిర్ణయం మా ద్వారానే వచ్చిందటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీరు ఇచ్చిన హామీలే నెరవేర్చే పరిస్థితి లేరన్నారు. .కాంగ్రెసె పార్టీ నాయకులు మరియు బి.సి. సంఘాలు తెలంగాణాలో చేసిన కులగణనను ఒప్పుకోలేదు అన్నారు.కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిన ఆర్టికల్ 370, వక్ఫ్ బిల్లును త్రిబుల్ తలాక్ బిల్లు కేంద్ర ప్రభుత్వంఆమోదించింది అన్నారు .కులగణన బిల్లు మా ద్వారానే వచ్చిందటున్న ఇక్కడున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వంలో భాగస్వామి నిర్ణయం కాగానే ప్రెస్ మీట్ పెట్టి మేమే తెచ్చినం అని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు .దేశంలో విప్లవాత్మక, ధైర్యమైన నిర్ణయం తీసుకోవాలన్న బిజేపితో



సాధ్యమవుతుందన్నారు. రైతులకు ఇస్తామన్న ధాన్యం డబ్బులు వారం లోపల రైతులకు చెల్లించకపోతే రైతుల తరఫున ఉద్యమిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యుడు గజబింకర్ చందు , ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, ఉపాధ్యక్షులు చొప్పదండి శ్రీనివాస్, దుమాల శ్రీకాంత్, వంతడుపుల సుధాకర్ , సిరిసిల్ల వంశీ అంజన్న, గాజుల సదానందం, మోర శ్రీహరి, ఊరగొండ రాజు, గుడ్ల విష్ణు, చొప్పదండి శ్రీనివాస్, సుంకోజు రమేష్ చారి, తవటం రాజలింగం, అంకారపు రాజు, దుమాల శ్రీకాంత్, సంగీతం సత్య సాయిరాం, వేముల సురేష్, మహేశుని అనిల్, ఇంజపూరి మురళి, తాటిపాముల సత్యం, దూడం సురేష్, కొండ మణికాంత్, కొంపెల్లి మురళి, మామిడి శెట్టి శేఖర్, అభినయ్, చిలుక శ్రీకాంత్, అలవాల నరహరి, నరసింహులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## కనులకు గంతలు కట్టుకుని నిరసన తెలిపిన స్వర్ణకారులు

.ముస్తాబాద్ ప్రభాతవార్త



ముస్తాబాద్ మండల కేంద్రంలో పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో కార్పొరేట్ జ్యువెలరీ షాప్ ను ఏర్పాటు చేయొద్దని మండల స్వర్ణ కార అధ్యక్షులు చింతోజి బాలయ్య తెలిపారు.ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ ఎదుట రిలే దీక్షలు చేపట్టగా నేటికీ 10 రోజుకు రిలే దీక్షలు చేరుకున్నాయి.స్వర్ణకారులు కనులకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు.వీరీ దీక్షలకు వివిధ పార్టీ నేతలు ప్రజాప్రతినిధులు. మహిళలు. స్వర్ణకార రాష్ట్ర జిల్లా మండలాల కుల సంఘాల సభ్యులు దీక్షకు మద్దతు తెలిపారు.వారు తెలుపుతూ కార్పొరేట్ జ్యువెలరీ షాప్ ను ఏర్పాటు చేయొద్దని అనుమతులు ఇవ్వకుండా షాపును తీసివేసేలా చూడాలని వేడుకొన్నారు. ఈ కార్య క్రమంలో స్వర్ణకారుల మండల అధ్యక్షులు చింతోజి బాలయ్య, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్. సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ ఆర్థిక చేయూత

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఆర్థిక కారణాలతో ఇబ్బంది పడుతున్న మూడు కుటుంబాలకు కలెక్టర్ ఆర్థిక చేయూత అందించారు. అనారోగ్య, ఆర్థిక కారణాలతో తాము ఇబ్బంది పడుతున్నామని, తమను ఆదుకోవాలని, ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తంగళ్ళపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లవ్వ, కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన కుమ్మరికుంట కళావతి, వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన సింగం నర్సయ్య విన్నవించారు. ఆయా కుటుంబాల స్థితిగతులు చూసి చలించిన కలెక్టర్ ... వెంటనే ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో



కుటుంబానికి రూ. 25 వేల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో ఆయా కుటుంబాల బాధ్యులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. వారంలోగానే తమకు ఆర్థిక సహాయం అందించిన కలెక్టర్ కు ఆయా కుటుంబాల బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారిక కార్యక్రమమా.. కాంగ్రెస్ పార్టీ సమావేశమా

!ఇల్లంతకుంట, .ముస్తాబాద్ ప్రభాతవార్త

అనంతారం లో నిర్వహించిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అధికారకమా పార్టీ కార్యక్రమమా తెలియజేయాలనీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సభా వేదికపై పాల్గొని మాట్లాడటం వింతగా ఉందన్నారు.జిల్లా అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ధాన్యం దళారుల పాలైన అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరలించేందుకు లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యేకి పట్టింపులేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసమే అడ్డగోలు హామీలు ఇచ్చిందని..తీరా అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లేదన్నారు.రైతు ఋణమాఫీ చేస్తామని చెప్పిన మాట ఇప్పటి వరకు పూర్తి చేయలేదని...గత యాసంగి సీజన్ నుంచి ఇప్పటి వరకు ఐదు నెలలుగా రైతుబంధు డబ్బులు రైతులకు ఇవ్వడం లేదన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో నాయకులు సాదుల్,రఘు,మధు ఉన్నారు.

## సిద్దార్థ విద్యార్థులను సత్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులను ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. 202425 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయం సాధించిసిద్దార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్స్‌పత్తిపాక వీధి మరియు శివనగర్ విద్యార్థులను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు కే .ఐశ్వర్య 572, బీ .తరుణి 569, బి. లక్షి ్మ 564, సచిత్ చరణ్ 562, పి. మయుఖ 561, డి. లక్షి ్మ ప్రసన్న 561, వి. అక్షర చైతన్య 560, ఆర్. అక్షయ 560 మార్కులు సాధించడం అదేవిధంగా 550 ఆపైన మార్కులు 24 మంది



విద్యార్థులకు రావడం గమనార్హం అని తెలిపారు ఈ సంధర్భంగా అది శ్రీనివాస్ ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగుల సంతోష్ గారు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో బంద్ విజయవంతం

### పాకిస్తాన్ పతాకం దిష్టిబొమ్మ దహనం

గంభీరావు పేట, ప్రభాతవార్త:

పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ అఖిలపక్ష నాయకులు శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో తలపెట్టిన బంద్ విజయవంతమైంది. పలు వర్తక, వాణిజ్య దుకాణాలు, హోటల్లు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. బంద్ పుష్కరించుకొని గ్రామంలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం ఎదుట పాకిస్తాన్ పతాకాన్ని మరియు దిష్టిబొమ్మను దానం చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గంట అశోక్. రాచర్ల పార్థసారథి శర్మ, గడ్డమీద ప్రసాద్ రెడ్డి, మల్యాల రాజ్వీర్, గోగు లింగం, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, యాదవ్, కృష్ణ కాంత్ యాదవ్, రాజు గౌడ్, తాహెర్, జావిద్, ఫిరోజ్, వాజిద్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## పక్కా ప్రణాళిక లక్ష్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



విద్యార్థులు పక్కా ప్రణాళిక లక్ష ్యంతో ఉన్నతస్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షి ంచారు.పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం సమీకృత జిల్లా కార్యాలయంలో అభినందించారు .సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయిహర్షిత్ 573, భానుతేజ 562, నవజీత్ 561, సుశృత 558, కావ్య 545, మైత్రి 531, భవ్య 535 మార్కులు సాధించారు.గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ 580, విఘ్నారెడ్డి 573, వైష్ణవి 553, అలేఖ్య 551 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారిని అభినందించి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఐఐటీ లక్ష ్యంగా కష్టపడి చదువుతూ తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఘనంగా శాలువాతో సన్మానం

ముస్తాబాద్ ,ప్రభాతవార్త



ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల ఉన్నత పాఠశాల మోడల్ స్కూల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు,అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులు,మండల టాపర్లను నిలిచిన విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఆర్సి కార్యాలయంలో టాపర్లుగా నిలిచిన మండల పదో తరగతిలో విద్యార్థుల కు అభినందన సభ నిర్వహించారు..అనంతరం విద్యార్థులకు స్వీట్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మీరు ఇలాగే చదివి ఉన్నత శిఖరాలను చేరాలని కోరారు మారుమూల గ్రామంలో నుండి ఇంత మంచి మార్కులు పొందడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరం వచ్చినా అండగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కృత్రిమ మేధా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణ అంశం పై తీసుకునే చర్యల గురించి నీర్ ఇంటరాక్టివ్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్, రామగిరి, మంథని ,ముత్తారం మండలాల్లో ఉన్న ఆవుల ఆరోగ్య పరిరక్షణకు ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధ ను వినియోగించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 4 మండలాల్లో ఉన్న ఆవుల వివరాలు, వాటి యజమాన్య రైతుల వివరాలు సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆవులను పరిశీలించి కృత్రిమ మేధను వినియోగిస్తూ ఆవులకు వచ్చే గాలికుంట, లంగ్ ఇన్ఫెక్షన్ మొదలగు రోగాలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందజేయడం ద్వారా ఆవుల సంరక్షణకు బాటిల్ వేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, మీరు ఇంటరాక్టివ్ సంస్థ సీఈఓ జయశంకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 నుంచి ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సులో నిర్వహణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 5 నుంచి మే 19 వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎలిగేడు మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ప్రత్యేక అధికారిగా ఉంటూ పర్యవేక్షి స్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 3 బృందాలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతీ లో 2 రోజుల పాటు రెవెన్యూ సదస్సు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందని అన్నారు. ఎలిగేడు తహశీల్దార్ ఎండి బషీరుద్దీన్ ఆధ్వర్యంలోని!! టీం 1 ఎలిగేడు గ్రామంలో మే 5, 6 తేదీలలో, లాలపల్లి గ్రామంలో మే 7,8 తేదీలలో, నారాయణ పల్లి గ్రామంలో మే 9,12 తేదీలలో, శివ పల్లి గ్రామంలో మే 13,14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్ (తహసిల్దార్ క్యాడర్) బి.యక్క!!న్న ఆధ్వర్యంలో టీం2 బుర్హాన్ మియాపేట గ్రామంలో మే 5,6 తేదీలలో, నర్సాపూర్ గ్రామంలో మే 7,8 తేదీలలో, సుల్తాన్ పూర్ గ్రామంలో మే 9,12 తేదీలలో, లోకాపేట గ్రామంలో మే 13, 14 తేదీలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. కలెక్టరేట్ నాయబ్ తహశీల్దార్ ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో టీం3 దూళికట్ట గ్రామంలో మే 9, 12 తేదీలలో, ర్యాకాదేవపల్లి గ్రామంలో మే 13, 14 తేదీలలో, రాముల పల్లి గ్రామంలో మే 15, 16 తేదీలలో, ముప్పిరి తోట గ్రామంలో మే 17, 19 తేదీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారంపై ఎలిగేడు మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, ఎలిగేడు మండలంలో భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాలలో డబ్బు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని, రెవెన్యూ సదస్సుల అంశం ప్రతి ఒక్కరికి తెలిసేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, ఎలిగేడు తహశీల్దార్ బషీరోద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోరండ్ల లో పశువులకు
## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున 135 తెల్ల జాతి పశువులకు 255 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఇట్టి కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైనదని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ క్రిమి సూక్ష్మ జీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్ విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ వెంకటమ్మ గంగయ్య రాములు రాజు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికులను
## ప్రతీ ఒక్కరూ గౌరవించాలి

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పారిశుద్ధ్య కార్మికులను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చేతుల మీదుగా శనివారం బట్టలు, ఇఎస్ఐ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని కొనియాడారు. చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ఏఈ సునీత, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, జెఏ నాగవేణి, మాజీ కౌన్సెలర్లు నూగిల్ల మల్లయ్య, పుష్పకల శ్రీమాన్, తూముల శుభాష్, అమ్రేష్, పాగాల సోనీ శ్రీకాంత్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మస్రత్ తదితరులున్నారు.

## డిజీఎంకు సమ్మె నోటీసు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ1 పర్సనల్ డిజీఎం కిరణ్ బాబుకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీ 1 డివిజన్ కమిటీ నాయకులు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ చేయకూడదని, కమర్షియల్ మైనింగ్ రద్దు చేసి ప్రభుత్వం ఆధ్వర్యంలో నడపాలని, సింగరేణికి కొత్త బ్లాకులు కేటాయించాలని, పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియ రద్దు చేయాలని, కోల్ ఇండియా నుండి బొగ్గు పరిశ్రమను విడగొట్టే ఆలోచన మానుకోవాలని, గ్రాడ్యుటి 20 లక్షలు 01.01.2017 నుండి వర్తింప చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ చేయకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 బ్రాంచ్ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, తోట నరహరి రావు, అన్నబోయిన శంకర్, నంది నారాయణ, పెద్దపల్లి శశి కుమార్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## ఈ నెల 4 నుంచి 20 వరకు వేసవి శిబిరం



**జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 4 నుంచి 20 వరకు రామగుండం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో వేసవి శిబిరం నిర్వహిస్తు న్నామని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో గర్ల్స్ కోసం 15 రోజులపాటు నాలుగు నుంచి 20 వరకు సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, కంప్యూటర్ నైపుణ్యాలు, అకాడమిక్ ఎన్రిచ్మెంట్, స్పోకెన్ ఇంగ్లీష్, గణితం, శారీరక అభివృద్ధి, యోగ వంటి వివిధ అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. వేసవి శిబిరాన్ని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు వినియోగించుకోవాలని, ఈ అంశాలలో శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావచ్చని శిక్షణ ఇచ్చే వారికి గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు 7661023766 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతిలో పాల్గొన్న తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

హైదరాబాద్‌లోని బేగంపేట అంతర్జాతీయ విమానాశ్రమంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ ఆహ్వానం మేరకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఐఆర్ఎస్, ప్రత్యేక ఆహ్వానితులుగా స్వర బ్రహ్మ ఇంటర్నేషనల్ మిమిక్రీ ఆర్టిస్ట్, సినీ ఆర్టిస్ట్ జె.రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక నాయకులు కట్కూరి మల్లేష్, ఆరెల్లి మల్లేష్, కాదాసి స్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా ఎస్సీ, ఎస్టీ జాతీయ అధ్యక్షులు వెంకన్న నాయక్ శాలువా కప్పి సన్మానించారు.



# ఎండలు, వడగాలుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:**

జిల్లాలో ఇటీవల ఎండ తీవ్రత బాగా పెరిగిన నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలని చెప్పారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు మంచి నీరు, గ్లూకోజ్, ఎలక్ట్రోరల్ పౌడర్ వంటివి అందించాలన్నారు. వీలైనంత వరకు వృద్ధులు, చిన్నారులను గాలి ఆడే ప్రదేశాల్లో ఉండేలా చూడాలని అన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ మరణాలు అరికట్టవచ్చని, ఎండతీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి (104 డిగ్రీలఫారన్ హీట్) మెదడు మీద ప్రభావం చూపుతుందని, తెలిపారు. చెమట, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షి క్షణం అపస్మారక స్థితి, ఎండలో బయటకు వెళ్లినప్పుడు ఈ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా గొడుగు వాడడం, తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పారు. తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలన్నారు. వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దని సూచించారు. దూర ప్రయాణాలు చేయవలసి వచ్చినప్పుడు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తరువాత చేయాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఒక గ్లాసు మంచి నీరు తాగాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి తీసుకు వెళ్లాలని, చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు అలాగే చేస్తూ ఉండాలని సూచించారు.అధికారులు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటివి సరఫరా చేయాలని కోరారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా చూడలి అని అన్నారు . బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో శనివారం వెల్లడించారు.

# సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడో

## లీడర్ల చేతుల్లో బతుకులు ఆగమై పోతున్నాయి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

గత సర్పంచ్ ల పదవీ కాలం ముగిసి ఏండ్లు గడవబోతున్నా ప్రస్తుత ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నా, అభివృద్ధి లో శూన్యం అయినా నామ మాత్రపు స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన లో నరకం చూస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. రేషన్ కార్డు గురించి అడగాలంటే సర్పంచ్ లేడు, ఇందిరమ్మ ఇల్లు గురించి అడగాలంటే సర్పంచ్ లేడు, ఊర్లో గొడవ అయ్యిందంటే పరిష్కారం చేసే సర్పంచ్ లేడు, గ్రామ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయం తీసుకోవాలంటే సర్పంచ్ లేడు, అంతా కాంగ్రెస్ పార్టీ లీడర్ల చేతిలో మా బతుకులు ఆగమై పోతున్నాయని మండల ప్రజలు ప్రభాత వార్త తో గోడు వెళ్ళబోసు కుంటున్నారు. సంక్షేమ పథకాలు ఏవైనా మా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చిన తరువాత అంటే ఎక్కువ సంఖ్యలో లో వాళ్లే అనుభవిస్తున్నారు. ఇక సీసీ రోడ్ల విషయంలో కూడా మండలం లో పక్షపాతం చూపిస్తున్నారు. నాయకులకు నచ్చితే భవిష్యత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల ఓట్ల కోసం సీసీ రోడ్డు నిబంధనలు సైతం తుంగలో తొక్కుతున్నారు. పరిపాలన పరమైన అనుభవం లేని స్పెషల్ ఆఫీసర్లు అందించే పాలన, సర్పంచ్ లు లేని పరిపాలన తో పోల్చి చూస్తే భయం వేస్తుందని అంటున్నారు. ఇంకో కొన్ని నెలలు ఇలాంటి స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగితే గ్రామాలు నాశనం అవుతాయని అంటున్నారు. ఇప్పటికే స్పెషల్ ఆఫీసర్లు లీడర్ల చేతుల్లో కీలు బొమ్మలుగా మారారని, స్వతంత్ర నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ లేదని, లీడర్ల చేతుల్లోనే పూర్తిగా పరిపాలన కొనసాగుతుందని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు అదిగో, ఇదిగో అని ఊరిస్తున్న ప్రభుత్వం ఇప్పటికైనా స్థానిక ఎన్నికలను వెంటనే నిర్వహించి ఆగమై పోతున్న పల్లెల్ని, గ్రామాల్ని, పట్టణాల్ని ఆదుకోవాలని, ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలను కాపాడాలని ప్రజలు, మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.



# కాలసాంజ్ ఇంటర్ నేషనల్ స్కూల్ పల్లెల్లో స్థాపించడం గొప్ప విషయం

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్ ప్రభాతవార్త :**





కలసాంజ్ ఇంటర్ నేషనల్ స్కూల్ పల్లెల్లో స్థాపించడం గొప్ప విషయమని, ప్రజలు విద్యార్థులు అదృష్టంగా భావించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కలసంజ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి శనివారం సాయంత్రం ముఖ్యఅతిథిగా మాన కొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ, కరీంనగర్ సుడా చైర్మన్ వెంకట్ రెడ్డి, హైకోర్టు జడ్జి చంద్రయ్య, జోసఫ్ అర్పన్, స్టాలిన్, విజయ్ పాల్, సంతోష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ పాల్గొన్నారు. ముందుగా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అతిథులకు స్కూల్ ఎండి జోజిరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. స్కూల్లో ఏర్పాటుచేసిన సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేపట్టిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. విదేశాలలో ఉన్నటువంటి ఇంటర్నేషనల్ స్కూల్ మండలంలోని పోచంపల్లి గ్రామంలో కలసంజ్ స్కూల్ ను వారు ఇక్కడ స్థాపించడం గొప్ప విషయం అన్నారు. ఈ స్కూలుకు ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. స్కూల్లో ని విద్యార్థులకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సంకీర్తన పోటీల్లో మొదటి బహుమతి సాధించిన అభిరామ్

**ప్రభాతవార్త ఎలిగేడు:**

ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి అభిరామ్ కు రాష్ట్రస్థాయి అన్నమయ్య సంకీర్తన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించాడు సప్తగిరి కాలనీలోని కోదండ రామాలయంలో నిర్వహించిన పోటీల్లో జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించిన అభిరామ్‌కు కూడా చైర్మన్ కోమ టిరెడ్డి నరేంద్రరెడ్డి బహుమతి అందజేశారు.లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ ప్రెసిడెంట్ బుర్ర మధుసూదన్ రెడ్డి స్వరమాధురి ప్రెసిడెంట్ కేబీ శర్మ అనంత చారి రమేష్ రెడ్డి డాక్టర్ శ్రీలత భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు అక్కినపల్లి నాగరాజులు పాల్గొన్నారు



కరీంనగర్ వార్త

# గ్రామాలల్లో త్రాగు నీటి కోసం ఎంపీ నిధులు మంజూరు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వేగురుపల్లి, లక్ష్మీ పూర్ గ్రామాలలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలలో బోర్ పంపు శనివారం వేశారు. ఈ కార్యక్రమానికి ..ముఖ్య అతిథులుగా కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ బోర్ పంపు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు గ్రామ ప్రజలు,బిజెపి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోచంపల్లి శ్రీనివాస్, ముద్దసాని వెంకట రాజీరెడ్డి,బండారి హరీష్, ఎడ్ల రాజిరెడ్డి, తొంటి ఓదెలు, తొంటి అశోక్, జడ తిరుపతి, భూమల్ల రాయమల్లు, గుంటి శేఖర్, ఓదెలు, ఎర్ర మల్లయ్య, సారయ్య,అమ్ముల కుమారస్వామి, ఉద్దాల శ్రీనివాస్, నరేందర్, భూముల శ్రీనివాస్, పెద్ద శ్రీకాంత్ ,గుంటి సతీష్, అశోక్, విక్రమ్ అనిల్ పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశా దరఖాస్తులు షురూ

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల చిగురుమామిడి మండలం ముల్కనూర్ లో 202526 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మీడియం)నకు ప్రవేశాల ప్రకటన విడుదల చేయడం జరిగిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ శనివారం రోజున ఒక ప్రకటన లో తెలిపారు. వీరు మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుంచి ఆన్లైన్ దరఖాస్తులు కోరబడుతున్నాయని, ఇందులో ఎంపీసీ, బైపీసి, ఎంఈసీ, సి ఈ సి గ్రూపుల్లో ప్రతి గ్రూపుకు 40 సీట్లు ఉంటాయని అంటున్నారు.ప్రవేశాలకు సంబంధించిన ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణ తేదీ ఈ నెల 05 నుండి 20వ తేదీ వరకు స్వీకరణ ఉంటుందన్నారు.విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మా (మన) మోడల్ స్కూల్ విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణతో కూడిన శిక్షణ విధానం, విద్యార్థుల భవిష్యత్తును నిర్మించడంలో తగిన ప్రణాళికలు సిద్ధం చేయడం లో మా అధ్యాపక బృందం సేవలు నిరంతరం కొనసాగుతాయని మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్స్ అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్ ని సందర్శించగలరని ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

# జాతీయ ఉపాధి హామీ సిబ్బందికి జీతాలు రాక ఇబ్బందులు

**సారంగాపూర్ ప్రభాత వార్త :**

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకం కింద, మండలంలో వందల మందికి పని కల్పిస్తున్న సిబ్బందికి గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, నిత్యం పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వందరోజుల పనిని కల్పించే ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ఏపీఓలకు తదితర సిబ్బందికి జనవరి మాసం నుండి నేటి వరకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు, వేసవి దృష్ట్యా పని కల్పించి పనిని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయవలసిన అధికారులు, చేతిలో చిల్లి గవ్వలేక, తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సిబ్బంది తెలిపారు. జీతాలు లేకుండా జీతం ఎట్లా చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ జీతాలు సకాలంలో చెల్లించాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు సంఘం అధ్యక్షుడు మామిడాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి సదానందం, సభ్యులు శంకర్ రెడ్డి, రవీందర్, ప్రకాష్, గంగాధర్, లహరి, రాజు వేడుకుంటున్నారు

# గంగాదేవి జన్మదినం సందర్భంగా హరిద్వార్‌లో భక్తిశ్రద్ధలతో పవిత్ర పూజలు

<u>*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*</u>

సృష్టిలోని 3 కోట్ల జీవరాశులకు ఈ భూ మండలం పై జీవంతో(ప్రాణం) జీవించాలంటే పంచభూతలలో ఒకటైనా నీరు ప్రతి జీవికి అవసరం. శనివారం గంగామాత గంగరథ సప్తమి పవిత్ర దినం కావడంతో దేశంలోని ఉత్తరాఖండ్ రాష్ట్రం హరిద్వార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయోగరాజ్, కాశీ పట్టణంలో సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 11 గంటలకు గంగానదికి ఆ రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత భక్తిశ్రద్ధలతో గంగామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు వైశాఖ శుద్ధ సప్తమి, పరమపవిత్రమైన రోజు కావడంతో గంగాదేవి భగీరథుని కఠోర తపస్సుకు మెచ్చి ఈ పవిత్ర పుణ్య తిథి నాడే ఆ పరమశివుని జఠాజూటం మీదుగా భూమి పైకి దిగి వచ్చినట్లు పురాణప్రాశస్త్యం చరిత్ర చెబుతున్నది. జాహ్ను మహర్షి ఆశ్రమం గంగాదేవి అతివేగంగా నీరు రావడంతో ఆ మహర్షి ఆశ్రమం కొట్టుకుపోగా ఆయన ఆగ్రహంతో గంగాను ఒక్కసారిగా తాగివేశాడని పురాణకథలు చెబుతున్నాయి. భగీరథుని ప్రార్థన మేరకు తిరిగి తన చెవి నుంచి జలాన్ని వదిలేశారు. అందుకే ఆనాటి నుండి వైశాఖ శుద్ధ సప్తమి నాడు గంగానది(గంగమ్మ)కి జాహ్నవి అన్నపేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. ఈ పవిత్ర దినాన హరిద్వార్, కాశీ పట్టణం, ప్రయోగరాజ్ ప్రాంతాలలో లక్షలాది మంది గంగాదేవి పుట్టినరోజు సందర్భంగా పసుపు, కుంకుమ, గాజుల, చీరసారెలతో, పాలతో గంగానదిని పవిత్రం చేసి లక్షలాది మంది గంగాస్నానం చేశారు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో హరిద్వార్‌లో ఉత్తరాఖాండ్ ప్రభుత్వం కన్నులపండుగగా గంగాహరతిని నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి దేశంలోని నలుమూలల నుండి భక్తులు తండోపతండాలుగా తిలకించారు.





హుజూరాబాద వార్త

## చల్లూరులో జడ్పీ డిప్యూటి సిఈఓ విచారణ

<u>*వీణవంక, ప్రభాత వార్త:*</u>

వీణవంక మండలం చల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు ఏర్పాటు చేసిన చిరు వ్యాపారుల దుకాణాల విషయంలో శనివారం జడ్పీ



డిప్యూటి సిఈఓ పవన్ కుమార్ విచారణ చేపట్టారు. మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణాన్ని ఆక్రమించి కొందరు వ్యక్తులు షాప్స్ ఏర్పాటు చేసుకున్నారని, దానిపై విచారణ చేపట్టాలని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు రఘునాథరెడ్డి సిఎంఓ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వగా జడ్పీ డిప్యూటి సిఈఓ పవన్ కుమార్ మండల అధికారులతో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు దుకాణదారులను విచారించి, 1996వ సంవత్సరంలో జరిగిన (షాప్‌ల నిర్మాణాల) విషయాలను తెలుసుకున్నట్లు ఉన్నతాధికారులకు నివేదికను అందించనున్నట్లు జడ్పీ డిప్యూటి సిఈఓ పవన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మేరుగు శ్రీధర్, ఎంఈఓ ఎస్. శోభారాణి, ఎంపీఓ సురేందర్, చిరు వ్యాపారులు తదితరులు [illegible] .

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆహ్వానం

<u>*కొనరావుపేట, ప్రభాతవార్త.*</u>

కొనరావుపేట మండలంలోని మర్తనపేట గ్రామంలో ఈ నెల 7న జరుగనున్న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆహ్వానిస్తూ గ్రామ ఐక్య సంఘం శనివారం ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంశీకృష్ణ రావు, ఆలయ కమిటీ మెంబర్లు ఉన్నారు.

కాగా, బుధవారం ఉదయం 5గంటలకు సుప్రభాతం, వేదోపనిషత్ పరాయణం, మూల విరాటల్‌కు అభిషేకం, 8గంటలకు సర్వతో భద్ర మండల ఆరాధనము, గణపతి పూజ, పుణ్యవచనము, ఉదయం 10.31గంటలకు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ అనంతరం మోమం, మంగళహారతి దంపతులకు వేద ఆశీర్వచనం, శిఖర కుంభాభిషేకం, మధ్యాహ్నం 1.30గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ, సాయత్రం 7గంటలకు స్వామివారి పల్లకి సేవా, ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.



## నేడు కుడి కాలువ నీటి విడుదల

<u>*కొనరావుపేట, ప్రభాతవార్త.*</u>



కొనరావుపేట మండలం మల్కపేట్ రిజర్వాయర్ కుడి కాలువ నీటిని నేడు ఉదయం 10.30గంటలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విడుదల చేస్తారు. 350 క్యూసెక్కులు ఈ కాలువ సామర్థ్యం కాగా, ఈ నీటి విడుదలతో కుడి కాలువ పరిధిలోని 12 గ్రామాల్లోని 25,654 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగనుంది. కొనరావుపేట మండలంలోని మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, వేములవాడ మండలంలోని మారుపాక గ్రామాలకు కాలువ ద్వారా నీటి ఎద్దడి లేకుండా చేయడం జరుగుతుంది.

# ఎండలు, వడగాలులు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..**

**ప్రజలు సరైన జాగ్రత్తలు పాటించాలి..**

**తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలి..**

**తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలి..**

**ఉదయం పూటనే బయట పనులు ముగించుకోవాలి..**

**వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే ఆసుపత్రికి వెళ్లాలి..**

**విస్తృతంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి...**

**ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి..**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.**

<u>*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*</u>

జగిత్యాల జిల్లాలో ఇటీవల ఎండ తీవ్రత బాగా పెరిగిన నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలని చెప్పారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు మంచి నీరు, గ్లూకోజ్, ఎలక్ట్రోరల్ పౌడర్ వంటివి అందించాలనీ అన్నారు. వీలైనంత వరకు వృద్ధులు, చిన్నారులను గాలి ఆడే ప్రదేశాల్లో ఉండేలా చూడాలనీ అన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ మరణాలు అరికట్టవచ్చని, ఎండతీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి (104 డిగ్రీలఫారన్ హీట్) మెదడు మీద ప్రభావం చూపుతుందని, తెలిపారు. చెమట, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షి క్షంగా అపస్మారక స్థితి, ఎండలో బయటకు వెళ్లినప్పుడు ఈ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా గొడుగు వాడడం, తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పారు. తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలన్నారు. వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దని సూచించారు. దూర ప్రయాణాలు చేయవలసి వచ్చినప్పుడు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తరువాత చేయాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఒక గ్లాసు మంచి నీరు తాగాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి తీసుకు వెళ్లాలని, చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు అలాగే చేస్తూ ఉండాలని సూచించారు. అధికారులు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటివి సరఫరా చేయాలని కోరారు. వడగాలుల ప్రభావం సామాన్యప్రజలపై పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా చూడలి అని అన్నారు . బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు



## బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా..

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మీనారాయణ ..**

**ఘనంగా జరిగిన వేడుకలు జన్మదిన వేడుకలు**

<u>*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*</u>

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ముసిపట్ల లక్ష్మీ ్మనారాయణ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ ్మనారాయణ, బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని బీసీల న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటాననిఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ,నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, కోరుకంటి.రాము, ధ్యా వన ెపెల్లి. శంకర్, సెన్నూరి.గంగాధర్,కార్తీక్, బోధుకం .గంగాధర్,తొడుకునూరి.రమణ..లతో పాటు బిసి నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగుండా కొనుగోలు ప్రక్రియ జరగాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి/గోదావరిఖని, ప్రభాతవార్త: రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని కుర్మపల్లి, పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట, అందుగులపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని శుభ్రం చేసిన తర్వాత తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని, రెగ్యులర్ గా ధాన్యం తేమ శాతం పరిశీలించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లుల వద్ద ధాన్యం తరలింపు కోసం అవసరమైన మేర వాహనాలు, హామాలీ కూలీలను అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు



కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట పాలకుర్తి తహశీల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున గ్రామ స్వరాజ్య స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంతో పాటు,రఘువీర్ సింగ్ ఉచితంగా తన సొంత గృహమైన మహవీర్ సింగ్ నిలయం ను అందుబాటులోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రఘువీర్ సింగ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ స్వయంగా తానే కుట్టు మిషన్ శిక్షణలో కొన్ని మెలకువలను అవగాహన చేసుకొని,ఆడబిడ్డలకు తగు సూచనలు చేసిన అనంతరం వారు మాట్లాడుతూ జూలపల్లి మండల కేంద్రంలో సరైన ఉపాధి లేక కొన్ని కుటుంబాలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదింటి ఆడబిడ్డల కోసం,వారి ఉపాధి కోసం, గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా 50 శాతం సబ్సిడీతో కుట్టుమిషన్లు అందించడమే కాకుండా,మహిళల కోసం ఉచితంగా వారి నాన్న మహావీర్ సింగ్ నివాస్ గృహంలో దాదాపుగా 40 నూతన కుట్టుమిషన్లను మా ఆడబిడ్డల కోసం గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా అందించి,ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన గ్రామ స్వరాజ్య సంస్థ నిర్వాహకులను రఘువీర్ సింగ్ అభినందించారు.తదనంతరం వారి కోరిక మేరకు ఉచితంగా మహావీర్ సింగ్ నివాస్ నిలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి వారికి అండగా నిలిచిన రఘువీర్ సింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి, వారిని మర్యాదపూర్వకంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ ధనలక్ష్మి , టైలర్ మిట్టపల్లి స్వప్న, నాయకులు పొలగాని సతీష్,బండి రాజిరెడ్డి,మేర శ్రీనివాస్,గంగిపెల్లి శ్రీనివాస్,మిట్టపల్లి భాస్కర్,కోడూరి శ్రీనివాస్

# వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త: వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని శనివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖో ఖో, వాలీబాల్ శిబిరాన్ని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. సీఎం కప్ ను రాష్ట్రవ్యాప్తంగా పోటీల నిర్వహించి యువతను ప్రోత్సహించిందనీ అన్నారు. చదువుతోపాటు క్రీడలను భాగంగా ఎంచుకోవాల న్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకొని క్రీడల్లో రాటుదేలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ



చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, నాయకులు సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, ముత్యాల రవీందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ఆమిరిశెట్టి తిరుపతి, దున్న పోతుల రాజయ్య, అమీరి శెట్టి రాజలింగం, గెల్లు మధుకర్ యాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అడ్మిషన్లు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మండలంలోని భూపతిపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో అడ్మిషన్ల కొరకై దరఖాస్తులు సీఈసీ, ఎం పి హెచ్ డబ్ల్యు ఇంగ్లీష్ కోర్సు లలో సీట్ల కొరకు అడ్మిషన్స్ లు ప్రారంభమైనవని ఈ నెల 5. 5. 2025 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలలో దరఖాస్తులు అందజేయాలని విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న పేర్కొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసిన నాగరాజు

ఓదెల ప్రభాతవార్త: ఓదెల మండలంలోని హరిపురం గ్రామం లో ఉపాధి హామీ పనులకు వచ్చిన సుమారు 100 మంది కూలీలకు వేసవి తీవ్రత ఎక్కువ ఉండడంతో పనిచేస్తున్న కూలీలకు హరిపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ గ్యారవేని నాగరాజు యాదవ్ వేసవి దృష్టిలో ఉంచుకొని శనివారం వారికి 200 వందల మజ్జిగ ప్యాకెట్లు వారికి అందజేసినారుఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మారబోయిన పర్వతాలు,తుమ్మల లక్ష్మయ్య, అసారి మహేందర్,అనిల్, కొమురయ్య, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త ఎలిగేడు:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు జన్మదిన వేడుకల్ని శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో ఆయన అనుచరులు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు టపాకలు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఆంజనేయ స్వామి భక్తులకు ప్రజలకు పనులను పంచారు భాను ప్రసాద్ రావు గారు ఆయురారోగ్యాలతో ఉంటూ రాజకీయంగా ఎన్నో పదవులను పొందాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్ రావు మాజీ సర్పంచులు మండిగ రాజనర్సయ్య ఐలయ్య యాదవ్ మాడ కొండాల్ రెడ్డి వేణు మాధవరావు మాజీ ఉపసర్పంచి వెంకటేశ్వరరావు మాజీ ఎంపీటీసీ సాయి పవన్ ఎండి ఖలీల్ నర్సిని సుధాకర్ రావు మహేందర్ శరత్ రెడ్డి బూర్ల వెంకటసత్యం బుర్ర గణేష్ భూపతి సబ్బు శ్రీధర్ కళ్లెం శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు

# పెద్దపల్లి వార్త



## ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఐఎన్‌టియుసి

**యూనియన్ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**
**ఓసిపి 1లో ఘనంగా ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



కార్మికుల శ్రేయస్సుకై నాటి దేశ నాయకులచే ఏర్పాటు చేసుకున్న కార్మిక యూనియన్ ఐఎన్‌టియుసి అని, నాటి నుంచి అనుక్షణం పనిచేస్తూ, ఎన్నో హక్కులను సాధించి, ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఐఎన్‌టియుసి ఉంటుందని యూనియన్ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. ఐఎన్‌టియుసి 78వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 సైట్ ఆఫీస్ వద్ద యూనియన్ జెండాను శనివారం సీనియర్ కార్మికుడు కృష్ణమూర్తి, ఓసిపి 1 ఫిట్ కార్యదర్శి గునిగంటి వెంకటస్వామిలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి నాయకులకు, కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ ఆవిర్భావ వేడుకల సందర్భంగా మూడు షిఫ్ట్‌ల కార్మికులకు టీ, టిఫిన్ ఉచితంగా అందించారు. కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ మే 20న తలపెట్టిన సమ్మెకు కార్మిక వర్గం మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.ప్రభాకర్ రెడ్డి, ఆరీఫ్, రవికుమార్, రాంచందర్ రావు, బాపు, రఘు, జి.శ్రీను, నాగరాజు, తిరుమలేష్, రాజన్న, సైదం వికాస్, కుందారం బాపన్న, సురేష్ తదితరులున్నారు.

## రైల్వే డిపో ఎడిఎంఇకి సమ్మె నోటీసు

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం రైల్వే డిపో ఎడిఎంఇకి, అధికారులకు సిఐటియు ఆధ్వ



ర్యంలో సమ్మె నోటీసును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు, వ్యవసాయ కార్మిక విధానాలకు నిరసనగా జాయింట్ ఫ్లాట్ ఫర్ ఆఫ్ ట్రేడ్ యూనిట్స్, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు, సంతకిసార్ మోర్చా, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదిక మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. అందులో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వేలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, బోనస్, కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని, రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మోడీ తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు, కనీస పెన్షన్ రూ.10వేలు నిర్ణయించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ నిలిపివేయాలని, కార్మిక చట్టాలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని, జిఓ ప్రకారంగా కనీస వేతనాలు చెల్లించాలని, 2022 నుంచి పెండిరగ్‌లో ఉన్న జీవోలను వెంటనే విడుదల చేయాలని, ఈఎస్ఐ, బోనస్, పిఎఫ్‌లపై ఉన్న సీలింగ్‌ను ఎత్తివేయాలని తదితర డిమాండ్లతో మే 20న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను రైల్వేలోని అన్ని విభాగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు బొంకూరి మహేష్, కే.తిరుపతి, ఇ.ప్రదీప్, లాలూ నాయక్ తదితరులున్నారు.

# రైతులు ఉద్యానవన పథకాలను వినియోగించుకోవాలి

## పండ్ల తోటలు కూరగాయల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉద్యాన అధికారి రోహిత్

చొప్పదండి ప్రభాతవార్త,

ఔ అహర్నిశలు శ్రమించే రైతులు ఉద్యానవన పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని చొప్పదండి డివిజన్ ఉద్యానవనాధికారి రోహిత్ చింతల అన్నారు ఈ మేరకు మండల పరిధిలోనివెదురుగట్ట గ్రామ రైతు వేదికలో వ్యవసాయ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 202526 ఆర్థిక సంవత్సరానికి గాను ఉద్యాన శాఖ పథకాల మీద రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను, రాయితీల గురించి రైతులకు వివరించారుఉద్యాన శాఖ పథకాలు పండ్ల తోటల పెంపకం (హెక్టారుకు)మామిడి రూ 19200/నిమ్మ రూ19200/జామ రూ19200/అరటి రూ 16800/అవకాడో రూ12000/బొప్పాయి రూ 7200/డ్రాగన్ ఫ్రూట్ రూ65000/ముదురు మామిడి తోటల పునరుద్ధరణ చేయడానికి రూ 9600/ నగదు రూపం లో ప్రభుత్వం రాయితీని చెల్లించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారుకూరగాయల సాగు లో టమోటో, వంగ,



క్యాబేజి, కాలి ఫ్లవర్, మిర్చి నారును ప్రతీ ఎకరాకు 10,000 రూపాయల సబ్సిడీ మీద రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారుప్లాస్టిక్ మల్చింగ్ వేసుకునే రైతులకు ఒక హెక్టారుకు రూ 20,000/ సబ్సిడీ రూపంలో నగదును ప్రభుత్వం ఇస్తుందన్నారుతీగజాతి కూరగాయల సాగు కోసం శాశ్వత పందిర్ల నిర్మాణానికి ఎకరాకు రూ 1,00,000/ సబ్సిడీ రూపంలో నగదును ప్రభుత్వం అందిస్తుంది అన్నారుపూల సాగు. కు ప్రభుత్వం పూలు పండించే రైతులకు ప్రతీ ఎకరాకు రూ 8000/ చొప్పున నగదు రూపంలో సబ్సిడీ చెల్లించి ప్రోత్సహిస్తారని తెలిపారుయాంత్రిక పరికరాల కోసంఉద్యాన పంటల సాగు కోసం 20బీ్ప ట్రాక్టర్ సబ్సిడీ రూ 2.45 లక్షలుపవర్ టిల్లర్ సబ్సిడీ రూ 1,00,000/ పవర్ వీడర్ సబ్సిడీ రూ75,000/ బ్రష్ కట్టర్స్ సబ్సిడీ రూ 25,000/సూక్ష్మ నీటి సేద్యం . కోసంబిందు తుంపర సేద్య పరికరాలు ఎస్సీ ఎస్టీ రైతులకు 100!! సబ్సిడీ, బిసిరైతులకు 90!! , ఓసి 5 ఎకరాల వరకు 90!! పెద్ద రైతులకు 80!! సబ్సిడీ మీద అందిస్తారని తెలిపారుఆయిల్ పామ్ సాగు. కోసంఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు హెక్టారుకు రూ10500/ నగదును రాయితీ రూపంలో నాలుగు సంవత్సరములు ప్రోత్సాకాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఓసంపత్ , లోహియా ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి వంశీ వెదురుగట్ట రైతు లు తదితరులు పాల్గొన్నా దరఖాస్తు చేసుకునే రైతులుపట్టా పాస్ పుస్తకం జిరాక్స్ ఆధార్ జిరాక్స్ బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉద్యాన అధికారిని సంప్రదించాలని కోరారు రైతు లు తప్పకుండా ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు: ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేయడం జరుగుతుందనిఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ,ఆశావహులు అర్హుల జాబితా ,లబ్ధిదారుల సమస్యలు తదితరుల అంశాల పై సమీక్ష సమావేశం నిర్వహించి,నిజమైన లబ్ధిదారులు గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను అందించే బాధ్యత అధికారులది అని,ప్రభుత్వం బీద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుందని,ప్రత్యక్షంగా లబ్ధిదారుల గృహ నిర్మాణ పరిశీలన చేయాలని,నిబంధనలకు





అనుగుణంగా నిర్మాణం చేపట్టాలని ఆదిశగా చొరవ తీసుకోవాలని సమీక్ష సమావేశంలో పేర్కొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డి పి ఓ మదన్ మోహన్ కమిషనర్ లు స్పందన,మనోహర్, ఎం పి డో ఈలు, డి ఇ హౌసింగ్ ప్రసాద్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టును సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రం లో బార్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు శనివారం జిల్లా కోర్టును సందర్శన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కోర్టు కు అవసరమైన మోలిక సదుపాయాలు ,నూతన కోర్టు ,కోర్టు హాల్,నూతన పోస్టుల,అడ్వకేట్ ల సమస్యలు తదితర విషయాలపై జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి విన్నవించగా



సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీరాములు,ప్రధాన కార్యదర్శి అందే మారుతి,ఉప అధ్యక్షులు మహేందర్,సీనియర్ అడ్వకేట్స్ జనార్దన్ రెడ్డి,బండ భాస్కర్ రెడ్డి,కొలుగురి దామోదర రావు,నరేందర్,,మదన్ మోహన్,ఎర్ర నర్సయ్య,లక్ష్మి నారాయణ,న్యాయవాదులు,తదితరులు,పాల్గొన్నా రు.

## జూనియర్ సివిల్ జడ్జ్ గా ఎంపికైన పట్నం నరేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఆమె ఓ కూలీ ఆమె భర్త పట్టణంలో హమాలీగా ఇరవై ఐదు సంవత్సరాలుగా పొట్టకూటి కోసం కష్టపడుతున్నాడు తాజాగా వెలువడ్డ ఫలితాల్లో వీరి కుమారుడు పట్నం నరేష్ అద్భుత ఫలితం సాధించి కుటుంబసభ్యులనే కాదు యావత్ జగిత్యాల , హస్నాబాద్ గ్రామ వాసులను ఆశ్చర్యానికి గురిచేశాడు చేతిలో చిల్లిగవ్వలేక ర్యాపిడో డ్రైవర్ గా సైతం పనిచేసిన ఆ యువకుడు నేడు జూనియర్ సివిల్ జడ్జ్ గా ఎంపికయ్యాడు జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన కనకయ్య,యాదవ్వ దంపతులది అతి నిరుపేద కుటుంబం అదే గ్రామంలో అద్దెకు ఉంటూ కుటుంబాన్ని కుమారుని చదువుకోసం అహర్నిశలు కూలి పని హమాలీ పనిచేస్తూ కష్టపడి పనిచేస్తున్నారు వీరికి నలుగురు సంతానం కాగా ఓ



కూతురుకు పెళ్లైనప్పటికి కుమారున్ని ఉన్నత చదువులు చదివించాలని రాత్రనక పగలనక కష్టపడ్డారు ఫలితంగా కుమారుడు నరేష్ నేడు జూనియర్ సివిల్ జడ్జ్ గా ఎంపికయ్యాడు దీంతో వీరి ఆనందానికి అవధులు లేకుండా పోయింది కష్టపడ్డందుకు తమకు న్యాయం చేయడమే కాదు ఎందరో ప్రశంశలు పొందుతున్నాడని హర్షం వ్యక్తం చేస్తూ ఆనందభాష్పాలు కార్చారు తల్లితండ్రులు తమకుమారుడు జూనియర్ సివిల్ జడ్జ్ గా ఎంపిక అవడం తో పట్టణ, గ్రామ ప్రజలు మిత్రులు బంధువులు అభినందనలు తెలుపుతున్నారు .

చొప్పదండి వార్త

## ఆలయ గోవులకు గడ్డి కట్టల వితరణ



చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని గోవులకు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు రామడుగు మండల పరిధిలోని రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ ఒంటెల అమరేందర్ రెడ్డి హారిక రెడ్డి దంపతులు గడ్డి కట్టలను గోవులకు అందజేసి వారి భక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి మాట్లాడుతూ గోవులకు పశుగ్రాసాన్ని అందించడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ఆ కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లుతుందని అన్నారు ఈ సందర్భంగా ఆ దంపతులకు ప్రత్యేక ఆశీర్వచనాలను అందజేశారు తమ ఆలయంలో 8 గోవులుఉన్నాయని దాతలు ఇంకెవరైనా ముందుకొచ్చి బెడ్డి కట్టలను చొప్ప కట్టలను అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ గోవుల సంరక్షకులు కైరి మల్లేశం పలువురు భక్తులు పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ఆలయ అన్నదాన సత్రానికి లక్ష విరాళం అందజేత



మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లోని అన్నదాన సత్రానికి రంగారెడ్డి జిల్లా అల్వాల్ లోని యాప్రాన్ కు చెందిన ఇనుకొండ చంద్ర రెడ్డి శనివారం ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు, సర్దార్ భక్తుడికి విరాళ రసీదు పన్రత తోపాటు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు, కార్యక్రమంలో ఆలయ అధికారులు రాజేందర్ రెడ్డి, రవి పాల్గొన్నారు,

## బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తా

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త..



బడుగు బలహీన వర్గాలకు చెందిన ముసిపట్ల లక్ష్మీ  ్మనారాయణ జన్మదిన వేడుకలను శని జగిత్యాలలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని బీసీల న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ,నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, కోరుకంటి.రాము, ధ్యా వనపెల్లి.శంకర్,సెన్నూరి. గంగాధర్,కార్తీక్, బోధుకం.గంగాధర్,తొడుకునూరి.రమణ..లతో పాటు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కుడి కాలువ నీటి విడుదల

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం మల్కపేట్ రిజర్వాయర్ కుడి కాలువ నీటిని నేడు ఉదయం 10.30గంటలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విడుదల చేస్తారు. 350 క్యూసెక్కులు ఈ కాలువ సామర్థ్యం కాగా, ఈ నీటి విడుదలతో కుడి కాలువ పరిధిలోని 12 గ్రామాల్లోని 25,654 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగనుంది. కొనరావు పేట మండలంలోని మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, వేములవాడ మండలంలోని మారుపాక గ్రామాలకు కాలువ ద్వారా నీటి ఎద్దడి లేకుండా చేయడం జరుగుతుంది.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఆహ్వానం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని మర్తనపేట గ్రామంలో ఈ నెల 7న జరుగనున్న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆహ్వానిస్తూ గ్రామ ఐక్య సంఘం శనివారం ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంశీకృష్ణ రావు, ఆలయ కమిటీ మెంబర్లు ఉన్నారు. కాగా, బుధవారం ఉదయం 5గంటలకు సుప్రభాతం, వేదోపనిషత్ పరాయణం, మూల విరాటలక్ అభిషేకం, 8గంటలకు సర్వతో భద్ర మండల ఆరాధనము, గణపతి పూజ, పుణ్యవచనము, ఉదయం 10.31గంటలకు శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణ అనంతరం మోమం, మంగళహారతి దంపతులకు వేద ఆశీర్వచనం, శిఖర కుంభాభిషేకం, మధ్యాహ్నం 1.30గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 7గంటలకు స్వామివారి పల్లకి సేవ, ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

# ప్రాచీన కళలను కాపాడుకోవాలి

## నర్సింగాపూర్ లో చిరుతల రామాయణం ప్రదర్శన

చందుర్తి,మే 3: ప్రభాతవార్త



అంతరించిపోతున్న గ్రామీణ కళలు, కళారూపాలను కాపాడుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ పొశెట్టి అన్నారు. చందుర్తి మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో నటరాజ కళమండలి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే శ్రీ చిరుతల రామాయణ నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రాచీన కళలు, కళారూపాలకు ఎంతో ప్రాచుర్యం ఉండేదని, పూర్వకాలంలో పౌరాణిక నాటకాలు,గ్రామీణ కళా ప్రదర్శనలు,ఒగ్గు కథలను ప్రజలు ఆదరించే వారని తెలిపారు. సాంకేతిక విప్లవంతో ఆయా కళలు నాటకాలకు ఆదరణ కరువైందని వాటిని నమ్ముకుని ఉపాధి పొందే కళాకారులు బతుకుదెరువు కోసం వలస బాట పట్టారని అన్నారు. ప్రజా చైతన్య కార్యక్రమాల్లో కళాకారుల పాత్ర కీలకమని అన్నారు.నేటి ఆధునిక సమాజానికి కళా ప్రదర్శనను అందిస్తున్న కళాకారులను అభినందించారు.ప్రభుత్వం ప్రాచీన కళలను ప్రోత్సహిస్తూ, కళాకారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు పిరిడి మల్లేశం, బొజ్జ కనకయ్య, శ్రీమన్నారాయణ, ఆర్టీసీ సావనపల్లి శ్రీనివాస్ నటరాజ కళామండలి సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వకపోగా జిరాక్స్‌లకు రూ.5వేలు చెల్లించాలని నోటీసులు పంపడం విడ్డూరం

25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు

గోదావరిఖని, ప్రభాతవార్త.

గడిచిన ఏడాది మాసంలో రామగుండం నగర పాలక సంస్థ లావాదేవీలకు సంబంధించి సమగ్ర వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయగా, నెల రోజులుగా సమాచారం ఇవ్వకపోగా, జిరాక్స్ లకు రూ.5వేలు చెల్లించాలంటూ మున్సిపల్ నోటీసు పంపించడం విడ్డూరంగా ఉందని 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు పేర్కొన్నారు. కార్పొరేషన్లో జరిగిన లావాదేవీల ఖర్చుల వివరాలు అడిగితే అధికారులు నిరాకరించడంతో గత ఏడాది మార్చి నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఆదాయ, వ్యయాల వివరాలు ఆర్‌టిఐ ద్వారా కోరినట్లు తెలిపారు. నెల రోజులు గడిచిన తర్వాత పూర్తి వివరాలు కావాలంటే రూ.5వేలు ఖర్చుల కింద చెల్లించాలని కార్పొరేషన్ నుంచి తనకు నోటీసు వచ్చిందని తెలిపారు. సమాచారం అడిగితే రూ.5వేలు ఏంటని ప్రశ్నించారు. కార్పొరేషన్లోని అన్ని శాఖలలో భారీ అవినీతి జరుగుతుందని, అధికారులు, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, దీనిపై విజిలెన్స్ విచారణ జరిగిన మార్పు రావడం లేదని, అభివృద్ధి పనుల పేర అనవసర ఖర్చులు చేస్తున్నారని ఆరోపించారు. రామగుండం కార్పొరేషన్‌పై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

# మృతి చెందిన పంచాయతీ కార్మికుని కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఇసుక లారీ ఢీకొని మృతి చెందిన సబ్బితం గ్రామ పంచాయతీ కార్మికుడు ఎడెల్లి నర్సయ్య కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎంపిఒ, ఎంపిడిఒ, డిపిఒలకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామంలో విధులకు వెళ్లి తిరిగి వస్తుండగా మంథని వైపు ఇసుక లోడ్‌తో లారీ ఢీకొనడంతో పంచాయతీ కార్మికుని తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారని అన్నారు. నరసయ్య డ్యూటీలోనే లారీ యాక్సిడెంట్ జరిగి చనిపోయాడని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి ఖాజా, నాయకులు ఎండి.ముస్తఫా, మామిడిపల్లి తిరుపతి, కట్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

# పదవ తరగతి టాపర్ లను సన్మానించిన బీజేపీ నాయకులు

రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ మండలం లోని రామజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదివి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు పొంది ప్రథమ స్థానం సాధించిన ఎనుగంటి ప్రసన్న లక్ష్మి, ద్వితీయ స్థానం సాధించిన కట్కం అక్షయ లను బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి



ఉత్తమ మార్కులు సాధించి,గ్రామానికి మంచి పేరు తెచ్చిన విద్యార్థులను,అధ్యాపకులను అభినందించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్ మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరు నరేందర్, నాయకులు కోల శంకర్, బోయిని నరేందర్, ఎనుగంటి నాగరాజు,వల్లెమల్ల శ్రీనివాస్, బంటి, కటకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# ధాన్యం ఆరబెట్టడానికి అనువైన స్థలం కేటాయించాలి

## మండల రైతు సంఘం అధ్యక్షులు చిలుక పెంటయ్య

చందుర్తి మే 3 ప్రభాతవార్త



ధాన్యం సేకరణకు రైతులకు ప్రభుత్వం, అధికారులు అనువైన స్థలం కేటాయించి ప్రమాదాల బారిన నుండి రైతులను, ప్రజలను కాపాడాలని మండల రైతు సంఘం అధ్యక్షుడు చిలుక పెంటయ్య అన్నారు.శనివారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ కు కార్యాలయంలో రైతులతో కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రంలో ధాన్యం ఆరబెట్టడానికి అనువైన స్థలాన్ని కేటాయించి రైతులను ఆదుకోవాలని సూచించారు. ఏళ్ల గడిచిన స్థలం కేటాయింపులో జాప్యం పట్ల ప్రమాద వల్ల అనేక మంది వాహనదారులు మృతి చెందిన ఘటనలను గుర్తు చేశారు, పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమస్యను విన్నవించిన సమస్యను పరిష్కరించడంలో విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల రోడ్డు ప్రమాదాలతో పాటు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని,సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకొని కనీసం20 ఎకరాల్లో మార్కెట్ యార్డ్ నిర్మాణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. స్టేడియం నిర్మాణానికి 176 సర్వే నెంబర్ లో సుమారు 6 ఎకరాల 30 గుంటల స్థలం కేటాయించినట్లు తహసీల్దార్ కార్యాలయం నుండి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తీర్మానం పంపించారు. స్టేడియం నిర్మాణానికి సంబంధించి హద్దుల కేటాయింపు విషయంలో జాప్యం జరుగుతుందన్నారు.ధాన్యం సేకరణకు, మినీ స్టేడియం నిర్మాణ స్థల కేటాయింపు లో నిర్లక్ష్యం వహిస్తే రానున్న రోజుల్లో రైతులు, క్రీడాకారులతో కలిసిఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల కమలాకర్,మార్త సత్తయ్య,చిరం తిరుపతి,రవీందర్ రెడ్డి, లక్ష్మణరావు, బాబురావు రైతులు పాల్గొన్నారు.

# జోగాపూర్‌లో ఘనంగా బీరప్ప ఉత్సవాలు

## -ఆకట్టుకున్న వీరగంధ వేషాలు

చందుర్తి మే 3 ప్రభాతవార్త



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కుర్మ సంఘం నాయకులు బీరప్ప పట్నాలు, ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బీరప్ప ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం గంగా బోనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బీరప్ప కళాకారులు వీరగంధంవేషాలతో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఒగ్గు కళాకారులు చేపట్టిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.శుక్రవారం సాయంత్రం దేవతలను బావిలో దాచిపెట్టి శనివారం రాత్రి ఆలయానికి చేర్చారు. బీరప్ప ఉత్సవాలతో జోగాపూర్ గ్రామంలో భారీ పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ ఎల్లపుడు పోరాటం చేస్తుంది

**సిపిటూ పిట్ సెక్రెటరీ**

రామగిరి ప్రభాతవార్త:



ఆర్జీత్రీ ఏరియా లోనీ అన్ని మైన్ మరియు డిపార్ట్మెంట్ లలో పిట్ సెక్రెటరీ ల ఆధ్వర్యంలో శనివారం జెండాలు ఆవిష్కరించి ఘనంగా ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసిపి టు లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ రామిల్ల మనోహర్, ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి తో కలిసి పాల్గొనీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల సంక్షేమ విషయంలో రాజీలేని పోరాటం చేస్తుందని వచ్చే ఏడాది లోపు సింగరేణి కార్మికులకు పెర్క్స్ మీద ఇన్ కమ్ టాక్స్ మాఫీ చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి లో ఉన్న 25 వేల కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడ లేని విధంగా 5000 రూపాయల లాభాల వాటా ఇచ్చామని, అలాగే పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అంతే కాకుండా సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తి కాకుండా మెటల్ మైనింగ్, సౌర విద్యుత్తు, విండ్ పవర్ వంటి విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామనీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ కే ఎన్ చారి, సెంట్రల్ కమిటీ నాయకులు, ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజ్ కుమార్, భిక్షా నాయక్, ఆర్ జి త్రీ బ్రాంచ్ సెక్రెటరీ సందెల కుమార్, సేఫ్టీ కమిటీ మెంబర్ మండల రమేష్, మైన్స్ కమిటీ సభ్యులు బుచ్చన్న,సంపత్, గిరవేణి కొమరయ్య, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్, బుద్దే సదానందం, తిరుపతి రెడ్డి, వర్క్ షాప్ ఇన్ చార్జెస్ వెంకన్న యాదవ్, అంజన్న, బత్తుల శంకర్, కందునూరి శ్రీనివాస్, భాస్కర్, అరుణ్ మరియు తదితర నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

---

# నిరుపేద్కలెన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**-మున్సిపల్ సిబ్బంది బాధ్యతాయుతంగా**

**తమ విధులు నిర్వర్తించాలి**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నిరుపేద్కలెన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల ఆఫీసర్లతో వారి వారి వార్డుల యొక్క స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డులో మంచినీటి సమస్య, శానిటేషన్, అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్లు బాధ్యతా యుతంగా వారి యొక్క విధులు నిర్వర్తించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసు కున్నటువంటి రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అనేక సంక్షేమ పథకాల సర్వే సక్రమంగా పూర్తి చేసి అర్హులకు అందేలా చూడాలని, వేసవికాలం దృష్ట్యా ప్రతి ఇంటికి నల్ల నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి టియుఎఫ్ ఐడిసి ద్వారా 30 కోట్ల రూపాయల నిధులను తీసుకురావడం జరిగిందని, ప్రతి వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, అమృత్ 2 ద్వారా 25 కోట్ల రూపాయలతో నూతనంగా మంచి నీటి 70 కెఎల్ సామర్థం గల మూడు ట్యాంకులను నిర్మించడం, అన్ని వార్డులో పైప్



లైన్ల నిర్మాణం, అలాగే డిఎంఎఫ్టి నిధులు 3.03 కోట్ల రూపాయలతో చందపల్లి, రాంపల్లి వద్ద డబల్ బెడ్ రూంల వద్ద అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి వార్డు ఆఫీసర్ మీ వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కమిషనర్ దృష్టికి తీసుకవచ్చి సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

---

# ప్రభుత్వం అనుమతి లైసెన్స్ లేకుండా ట్రావెల్స్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ కేంద్రంలో దండుగుల నవీన్ తండ్రి నర్సయ్య, వయస్సు 24 సంవత్సరాలు రంగపేట్ గ్రామము సారంగాపూర్ మండలం కి చెందిన వ్యక్తి పట్టణ కేంద్రంలో గల జమ్మిగద్దె ప్రాంతంలో లక్షి ్మ ట్రావెల్స్ నిర్వహిస్తు ఎలాంటి ప్రభుత్వం అనుమతి గాని లైసెన్స్ లేకుండా అమాయక ప్రజలను విదేశాలకు పంపిస్తానని నమ్మబలికి వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తు మోసం చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు జగిత్యాల ఇన్స్పెక్టర్ ఎస్ వేణుగోపాల్ ఆదేశాల మేరకు ఎస్ఐ గీత వారి సిబ్బందితో వెళ్లి అట్టి ట్రావెల్స్ లో తనిఖీ చేయగా అతనికి ఎలాంటి ప్రభుత్వాలు అనుమతి లేకుండా ఒక ఆఫీస్ అద్దెకు తీసుకొని రిసెప్షన్ ఏర్పాటు చేసుకొని ఒక వ్యక్తి ద్వారా అమాయక ప్రజలకు ఫోన్ చేస్తూ అదిక జీతంతో ఉద్యోగాలు ఉన్నాయని విదేశాలకు పంపిస్తానని నమ్మబల్కుతూ వారిని మోసం చేస్తున్నాడు అని ప్రస్తుతం ఇతను బ్రాహ్మణవాడ లో ఉంటున్నాడని సుమోటో గా కేసును స్వీకరించి అతనిపైన పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలి

**తెజస పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి**

పినపాక ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు అందజెయాలని తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ల రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం సర్వే నిర్వహించి సర్వే ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా జరపాలని కోరారు.

---

# ఆలయ అభివృద్ధి పనులకు కోటి రూపాయల నిధుల మంజూరు పత్రాన్ని అందజేసిన కల్వకుంట్ల కవిత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోతే శివారులో గల నవదుర్గ ఆలయా అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు నిధుల మంజూరు పత్రాన్ని నవదుర్గ సేవా సమితి సభ్యులకు జిల్లా తొలి జడ్పి ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యం లో అందజేసిన జగిత్యాల కల్వకుంట్ల కవిత జగిత్యాల జిల్లా అభివృది కి ఎల్లపుడు పాటు పడతానన్నారుఅమ్మవారి దయ అందరిపై ఉండాలని కోరుకుంటూ నిధులు మంజూరు చేసినందుకు కల్వకుంట్ల కవిత కు జిల్లా తొలి జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ నవదుర్గ సేవా సమితి సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కస్తూరి శ్రీనివాస్ అంగారి నాగరాజు బుస ఉమాపతి అనుమల్ల వాసు అంగారి విజయ్ కుమార్ సిరపురపు జితేందర్ గుండేటి వెంకట రమణ అనుముల చంద్రం తదితరులు పాల్గొన్నారు

---

# మంథని వార్త

# చేతి పంపుకు మరమ్మత్తు చేయించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం చల్లపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా చేతి పంపు చెడిపోయి మరమ్మత్తుకు నోచు కోకపోవడంతో గ్రామస్తులు మంచి నీటికి ఇబ్బందులు పడుతు న్నారు. ఈ నేపథ్యంలో చల్లపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద గల చేతి పంపుకు మరమ్మత్తు చేయించాలని గ్రామస్తులు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కు విన్నవించగా, స్పందించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో శనివారం మరమ్మత్తులు చేయించినారు. అసలే ఎండాకాలం కావడంతో గ్రామస్తులు మంచినీటికి ఇబ్బందులు పడుతున్న క్రమంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ స్పందించి చేతి పంపుకు మరమ్మత్తులు చేయించడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అధికారులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సివిల్ సప్లై అధికారులు జి రవీందర్ రెడ్డి మహేష్ లు అన్నారు శనివారం మండలంలోని పెగడపల్లి శ్రీరాంపూర్ మొట్లపల్లి గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు అనంతరం మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకొని రసీదులను పరిశీలించారు రాబోయే రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందుకు కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కాంటాలు వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు

# నీట్ పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈ నెల 4వ తేదీన(ఆదివారం)నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతిస్తారని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు జగిత్యాల జిల్లా పరిధిలో 2 పరీక్షా కేంద్రాలలో 768 అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులు ప్రవేశించేందుకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు.

# కూరగాయల విక్రయదారుల సమస్యల్ని పరిష్కరిస్తాం

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త.



గత బిఆర్ఎస్ పాలకుల అనాలోచిత నిర్ణయాలతో మార్కెట్ నిర్మాణం కూరగాయల విక్రయదారులకు అనుకూలంగా నిర్మించకపోవడంతో కోట్లాది రూపాయలు వృధాగా మారడమే కాకుండా కూరగాయలు విక్రయించేవారు ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ సముదాయాన్ని అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా కూరగాయలు విక్రయించే రైతులు, చిరు వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకులు రూ5కోట్ల వ్యయంతో షెడ్లు, గద్దెలు నిర్మించామని గొప్పగా చెప్పుకున్నారని కానీ ఏ ఒక్క రైతు సైతం మార్కెట్లో కూరగాయలు విక్రయించడం లేదని కూరగాయలు విక్రయించడానికి అనుకూలంగా నిర్మించకపోవడంతో షెడ్ల బయట కిందనే కూర్చొని విక్రయిస్తున్నారని విమర్శించారు. ఇందుకు సంబంధించి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని, నిరుపయోగంగా ఉన్న గద్దెలను కూల్చివేయాలని ఆదేశించినట్టు ఆయన




పేర్కొన్నారు. గత పాలకులు పట్టణంలో మంచినీటి సరఫరా విషయంలో పూర్తిగా నిరక్ష ్యం వహించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక క్షేత్రంలో మంచి నీటి సౌకర్యం కోసం రూ. 2 కోట్ల నిధులను వెచ్చించడం జరిగిందని అన్నారు. చివరగా స్థానిక బస్టాండ్ వద్ద ధారుల్ కైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.




## విద్యార్థినినీ అభినందించిన పీఎస్ఆర్

ఎండపల్లి, ప్రభాతవార్త,



మండలంలోని గోడిసెలపేట గ్రామానికి చెందిన మెరుగు కుమారస్వామి కూతురు మెరుగు రిషిత ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 520 మార్కులు సాధించిఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం పెగడపెల్లిగొల్లపెల్లి పాఠశాలలో పదవ తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాదించినందుకు గాను మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు దంపతులు శనివారం రిషితను అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పిఎస్ఆర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోని ఉన్నత స్థాయిలో ని నిలువాలని కోరారు. వారి వెంట వెల్గటూర్ మాజీ వైస్ ఎంపిపి ముస్కు కవితా దేవేంధర్ రెడ్డి ఉన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనృసింహ స్వామి నవరాత్రోత్సవాలు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మీ ౖ

నరసింహ స్వామి దేవాలయంలో స్వామివారి నవరాత్రోత్సవాలను శనివారం బైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం వేళలో అర్చకులు వేదపండితులు సిబ్బంది మంగళ వాయిద్యాలతో దేవస్థానం నుండి గోదావరి నది వద్దకువెళ్లి గోదావరి మాతకు పూజలు నిర్వహించి బిందెతీర్థాన్ని తీసుకువచ్చారు. అనంతరం స్వామి వారికి అర్చకులు స్వస్తి పునఃవచనం, కలశ స్థాపనపూజ, పంచోపనిషత్తులతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం వేళలో సహస్ర కలశ స్థాపన, నవగ్రహ పూజలు, నిత్య హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దేవాలయాన్ని దర్శించుకుని స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం రాజారాం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా దేవరకొండ శ్రీహరిని ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా దామర కొండ శ్రీనివాస్, కోశాధికారిగా వేమునూరి బాలకృష్ణ, ప్రచారకర్తగా వడ్లూరి ప్రశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు అభినందించారు.

## ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలి

ఎ ఎం సి చైర్మన్ బీమ సంతోష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ధాన్యంకొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, కేంద్రా లకు వస్తున్న నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేస్తూ వెంట వెంటనే రైస్‌మిల్లులకు తరలించాలని ఎ ఎం సి చైర్మన్ భీమ సంతోష్ అన్నారు. చెందోలి ఫాక్స్ ఆధ్వర్యం లో కొనుగోలు చేస్తున్న చెందోలి, చిల్వాకోడుర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం కుప్పలను సీరియల్ ప్రకారం తూకం వేయాలని వాతావరణ మార్పుల వల్ల రైతులు ఇబ్బందులకు గురి కాకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. గన్ని సంచుల కొరత, హమాలీల కొరత లేకుండా చూడాలని ఎండ తీవ్రత వల్ల రైతులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

## ముత్యంపేట్ లో ఘనంగా నీలగిరి పెద్దమ్మ తల్లి జాతర

మల్లాపూర్, ప్రభాత వార్త:



మల్లాపూర్ మండలంలోని ముత్యంపేటలో నీలగిరి పెద్దమ్మతల్లి జాతర మహోత్సవం శనివారం ఘనంగానిర్వహించారు. జాతర ఉత్సవానికి టీపీసీసీ డెలిగేట్‌సుజిత్‌రావు, జువ్వాడినర్సింగారావు అమ్మవారిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మహా అన్నదానం కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్‌వాకిటి సత్యంరెడ్డి మహాఅన్నదాన ప్రసాదాన్ని దాతగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలాల జలపతి రెడ్డి, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఎఐటియుసి తెచ్చిన ఒత్తిడితోనే ఉతర్వులు

ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి యాజమాన్యంపై ఎఐటియుసి తెచ్చిన ఒత్తిడి మూలంగా మెడికల్ ఇన్‌వాలిడేషన్ అయిన కార్మికుల డిపెండెంట్లు 35 సంవత్సరాలు దాటిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణిలో 35 సంవత్సరాలు దాటిన డిపెండెంట్‌లు అర్హత కొల్పోతున్న నేపథ్యంలో గత ప్రభుత్వమే దీనిని అమలు చేస్తామని హామీ ఇస్తూ ప్రకటన చేసిందని ఆయన పేర్కొన్నారు. వారసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎట్టి పరిస్థితులలో దీనిని అమలు చేయించాలని గుర్తింపు సంఘంగా యాజమాన్యంపై తీవ్ర ఒత్తిడి పెంచామని, ఈ నేపథ్యంలో గత ఆరు నెలల క్రితమే 35 సంవత్సరాలు దాటిన వారికి కూడా ఉద్యోగాలు ఇస్తామని సర్క్యులర్ జారీ చేసినప్పటికీని యాజమాన్యం వారికి ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వలేదని ఆయన తెలిపారు. దీనిని వెంటనే అమలు చేయాలని లేనట్లయితే 40 సంవత్సరాల వయసు దాటిన డిపెండెంట్లు వారి సర్వీస్ కోల్పోతున్నారని యాజమాన్యం దృష్టికి ఎఐటియుసి తీసుకెళ్ళడంతో వెంటనే ఆఫీస్ ఆర్డర్లు ఇవ్వాలని యాజమాన్యం నిర్ణయం తీసుకుందని ఆయనఅన్నారు. యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలతో ఈ ఆర్డర్లు ఇప్పించాలనే ఆలోచనతో ఆలస్యం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు సంఘం ఒత్తిడి మూలంగా, కార్మికుల నుండి వస్తున్న నిరసనను యాజమాన్యానికి తెలపడంతో ఉద్యోగ ఆఫీస్ ఆర్డర్లు శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి మల్లు విక్రమార్క చేతుల మీదుగా సంబంధిత డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్లు హైదరాబాదులోఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. మార్చి 7న జరిగిన సిఅండ్ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో జరిగిన ఒప్పందం మేరకు సింగరేణిలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి సొంత ఇంటి పథకం, అలాగే అలవెన్స్‌లపైన పడే ట్యాక్స్‌ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే చెల్లించాలని కోరడం జరిగిందని ఆయనఅన్నారు. సింగరేణి యాజమాన్యం వీటిని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తానని బట్టి విక్రమార్క పేర్కొన్నారని, సాధ్యమైనంత తొందరగా ఈ పథకాలు అమలు చేయడం ద్వారా కార్మికులకు న్యాయం జరిగినట్లుగా ఎఐటియుసి భావిస్తుందని ఆయన పేర్కొన్నారు. సింగరేణిలో ఈపథకాల అమలుకై ఎఐటియుసి సీరియస్‌గా చిత్తశుద్ధితో పనిచేస్తుందని, గనికార్మికులుఎఐటియుసికృషిని గుర్తించాలని ఆయన కోరారు.

## మంత్రి పర్యటన స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఈ నెల 5 వ తేది న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పెగడపెల్లి మండలం కీచులాటపల్లి గ్రామంలో నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననుండగా అట్టి ఏర్పాట్లను శనివారం ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు, మండల నాయకులతో కలిసి పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డిఈ అశ్విన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి కాసు గంటి రాజేందర్ రావు, నాయకులు ఓరు గల శ్రీనివాస్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, రమేష్, దీకొండ మహేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరం లిఫ్ట్ చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ధాన్యం కొనుగోలు పురోగతిపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



యాసంగి పంట కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరం లిఫ్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలు పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి రోజు జిల్లాలో 15 వేల క్వింటాళ్ల ధాన్యం కూడా లిఫ్ట్ చేయడం లేదని, అకాల వర్షాలు కురిస్తే అనవసరంగా నష్టం వస్తుందని, హమాలీల కొరత లేకుండా చూసి ఎప్పటికప్పుడు ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల సమస్య అధికంగా ఉంటుందని, ప్రతి కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద అవసరమైన మేర హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి కొనుగోలు చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా కోత విధించవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అధికంగా ఉందని, గతంతో పోల్చితే దిగుబడి ముందుగానే వస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిసిఒ శ్రీ మాల, డిఎఓ ఆదిరెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, మెనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ అందించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:





రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న యూనిఫామ్ నాణ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూనిఫామ్ కుట్టు మిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిఫామ్ కుట్టు వేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్ నాణ్యంగా కుట్టాలని అన్నారు. సౌకర్యంగా ఉండాలని, డబుల్ స్టిచ్ వేయాలని సూచించారు. నిర్ణయించిన ధర కంటే రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తామని, నాణ్యతలో రాజీ పడొద్దని అన్నారు. సకాలంలో యూనిఫామ్ కుట్టుపని పూర్తి చేయాలని పేర్కొన్నారు. కుట్టు పని పూర్తి అయిన తర్వాత మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రతి యూనిఫామ్ క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కొత్తపల్లి పరిధిలోని 13 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ లు ఇక్కడ కుట్టిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డీఏ పిడి వేణుమాధవ్ ఉన్నారు.

**ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన**

తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో రూ. 5 లక్షల వ్యయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న మోడల్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇండ్ల నిర్మాణం ద్వారా లబ్ధిదారులు రూ.5 లక్షల వ్యయంలో ఇండ్లను ఎలా నిర్మించుకోవాలో ఒక ఆలోచనకు వస్తారని అన్నారు. ఈ మోడల్ ఇంటి నిర్మాణంతో లబ్ధిదారులు ఖర్చు విషయంలో నిర్దిష్ట అంచనాకు వస్తారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఇక్కడ ఉన్న ఖాళీ భవనాల్లో అంగన్వాడీలు, క్యాంటీన్ వంటి ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయ ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు పెంచాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, గృహ నిర్మాణ సంస్థ పిడి గంగాధర్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**నీట్ పరీక్ష ఏర్పాట్ల పరిశీలన**

ఎల్ఎండి కాలనీలోని కేంద్రీయ విద్యాలయంలో ఆదివారం జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులకు త్రాగునీరుతో పాటు ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థుల ఐడి ప్రూఫ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని, పూర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల పనితీరును మరోసారి చూసుకోవాలని ఆదేశించారు. ప్రశ్న, జవాబు పత్రాల తరలింపునకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఆంజనేయులు ఉన్నారు.

# భూభారతితో రైతుల సమస్యలు పరిష్కారం

**బుగ్గారం మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు రైతులు భూభారతిని సద్వినియోగం చేసుకోవాలి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ గెస్ట్ హౌజ్ లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి చట్టం అమలు విషయంలో ధర్మపురి నియోజకవర్గం నుండి బుగ్గారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ గారికి జిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, గత ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన ధరణి కారణంగా ఎంతో మంది రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, అట్టి సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంలో భూ భారతి చట్టం అమలు చేయడం జరిగింది, ఒక కొత్త చట్టాన్ని అమలు చేస్తున్నప్పుడు కొన్ని కొన్ని ఇబ్బందులు, పొరపాట్లు జరగడం సహజమని వాటన్నింటిని సరిదిద్దుకుంటూ ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తరఫున అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అట్టి చట్టాన్ని రద్దు చేసి భూ భారతి చట్టన్నీ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి అమలు చేయడం జరిగిందని, అదే విధంగా ఇటీవల మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్మీట్ లో ధర్మపురి నియోజకవర్గంలోని స్తంభంపెల్లిలో మంజూరు అయిన అగ్రికల్చర్ కాలేజీని వేరే నియోజక వర్గానికి తరలిస్తున్నారు అని అసత్యపు ప్రచారాలు చేయడం జరిగిందని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని,



జీవో ప్రకారం స్తంభంపెల్లికి మంజూరు అయిన అగ్రికల్చర్ కాలేజీని వేరే నియోజకవర్గానికి తరలిస్తే నేను దేనికంటే దానికి సిద్ధమని, సిద్దిపేటకు మంజూరు అయిన అగ్రికల్చర్ కాలేజీని ఇక్కడ మంజూరు అయిన విధంగా ప్రజలను తప్పు దోవ పట్టించడం జరిగిందని, టైమ్, డేట్ చెప్పమని చెప్పండి ఎక్కడికంటే అక్కడికి వచ్చి ఈ విషయాన్ని నిరూపిస్తామని, ప్రజలను మభ్య పెట్టే పనులు మానుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.

## నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

మేడిపల్లి/ భీమారం, ప్రభాతవార్త :



రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మేడిపల్లి మండలం లోని వల్లంపల్లి, దమ్మన్నపేట్, భీమారం మండలంలోని వెంకట్రావుపేట్ ఐకెపి వరి ధాన్యం కేంద్రాలను, భీమారం మండలం లోని పి ఏ సి ఎస్, కోరుట్ల మండలం యేకిన్ పూర్ పి ఏ సి ఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంట ల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని, సెంటర్లలో అవకతవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని సెంటర్ల నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, డిసిఓ మనోజ్ కుమార్, మండల ఎమ్మార్వోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని ఆదివారం రోజున 4 వ తేదీన జరగనున్న నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లో నాచుపల్లి జేఎన్టీయూ కాలేజ్ లో జరగనున్న రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు పరీక్ష కేంద్రంలో రాయనున్న విద్యార్థులు మొదటి పరీక్ష కేంద్రంలో 480. రెండవ పరీక్ష కేంద్రంలో 278. మొత్తం 758 పరీక్ష కేంద్రంలో సి సి కెమెరాలు 49. ఏర్పాటు చేశామని చెప్పారు పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పూర్తి ఏర్పాట్లు సిద్ధం చేసామని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారుఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ఎమ్మార్వో రమేష్ జేఎన్టీయూ ప్రిన్సిపాల్ ప్రభాకర్ మండల్ ఎస్సై సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



వివిధ సమస్యలపై సమీకృత జిల్లా కలెక్టరేట్లో ప్రజలు కలెక్టర్‌ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవొచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇల్లంతకుంట గోశాలకు వరి గడ్డికట్టల వితరన

*ఇల్లంతకుంట, ప్రభాతవాఇల్లంతకుంట*

గోశాలలో ఉన్న గోవులకు వరి గడ్డి కట్టలను అందించినట్లు వల్లంపట్ల మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూర్య నర్సింహ్ రెడ్డి శనివారం తెలిపారు. దాదాపు 20వేల రూపాయల విలువ చేసే 250 గడ్డి కట్టలను స్వంత ఖర్చులతో గోశాలకు తరలించామన్నారు. ట్రాక్టర్ల ద్వారా పశుగ్రాసంను ఉచితంగా గోశాల నిర్వాహకులకు అందించినట్లు తెలిపారు. గోవులకు వేసవిలో మేతకు ఇబ్బంది రాకుండా చిన్న సాయం చేశామని పేర్కొన్నారు. ఇల్లంతకుంట గోశాల కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా మేతకు సంబందించిన గడ్డి కట్టలను గోశాలకు పంపించాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో కాసారపు చంద్రమోళి, ఎరవెల్లి లచ్చయ్య, కొమురయ్య, మంద రాజేందర్ ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూలర్ వితరణ

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బిటీఆర్ ఫౌండేషన్ శనివారం కూలర్ ను అందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతి రెడ్డి సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు వేసవి తీవ్రత దృష్టిలో పెట్టుకొని స్వంత ఖర్చులతో సాయం చేశామన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చికిత్స అందించాలని కోరారు.ప్రజలకు సేవ చేయడం గొప్ప అదృష్టం అన్నారు. అంతే కాకుండా 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఎమ్మెల్యే చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, వైద్యులు జీవనజ్యోతి, హెచ్ ఈ వో వెంకటరమణ, జవహర్, గిరిధర్, సుజాత, శారద, ప్రసన్న, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లు ప్రారంభం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శనివారము ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పాసైన, గంభీరావుపేట, ముస్తాబాద్ మరియు మాచారెడ్డి మండలాల గ్రామాలకు చెందిన విద్యార్థులు దోస్తు అడ్మిషన్ల ద్వారా డిగ్రీలో అడ్మిషన్ పొందాలని కోరారు. మొదటి ప్రాధాన్యతగా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. అడ్మిషన్ల కొరకై స్థానిక డిగ్రీ కళాశాలలో సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.

పాఠశాలల బలోపేతనికి ముందస్తు బడిబావీర్నపల్లి ప్రభాత వార్త: మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికే మండువేసవిలో ఎండాలను సైతం లెక్క చేయకుండా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమన్ని చేపడుతున్నారు. శనివారం గర్జనపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమన్ని నిర్వహించి, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను,ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థుల తీరును వివరిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, తిరుపతి జాదవ్, స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్, జవహర్ లాల్ తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, భాస్కర్, గజన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బలోపేతనికి ముందస్తు బడిబాట

*వీర్నపల్లి ప్రభాత వార్త:*


మండలంలోని గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికే మండువేసవిలో ఎండాలను సైతం లెక్క చేయకుండా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమన్ని చేపడుతున్నారు. శనివారం గర్జనపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ముందస్తు బడిబాట కార్యక్రమన్ని నిర్వహించి, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను,ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థుల తీరును వివరిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కులేరి ప్రేమ్ సాగర్, తిరుపతి జాదవ్, స్కూల్ డెవెలప్ మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్, జవహర్ లాల్ తండా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, భాస్కర్, గజన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

*ఇల్లంతకుంట, ప్రభాతవా*

మండల కేంద్రములో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు. మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో శనివారం ఆయన మాట్లాడుతూ 1978లో బిసి రిజర్వేషన్ అమలు కై జనతా పార్టీ బిసి మండల కమిటీ నియమించినప్పటికీ అనివార్యకారణాలతో ఆగిపోయిందన్నారు. అది మన ప్రియతమ నేత భారత ప్రధాని నరేంద్ర మోడీ 102వ రాజ్యాంగ సవరణ ద్వారా బిసి రిజర్వేషన్ అమలు, కమిటీ నియామకం కు చట్టబద్ధత కల్పించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వేషన్ ఖరారు ను అప్పజెప్పిన ఘన త ప్రధాని ది అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన ఏ ప్రాతిపదికన నిర్వహిచారో అర్థం కాలేదు అని, ముస్లిం లను, క్రిస్టియన్ లను బిసి లు గా పేర్కొంటూ తప్పుదొవ పుట్టిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన తప్పుల తడకగా లెక్కలు చేసి మళ్లీ లెక్కిస్తామని ప్రకటన చేసిందని, దశాబ్దాలుగా వాళ్ల అధికారంలో ఉన్నప్పుడు కులగణన అంశాన్ని విస్మరించిందని, అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదు అని అన్నారు. మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ లు మరియు ప్రతి



కులస్తులు అందరూ స్వాగతిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి, రెండేళ్లలో పూర్తి చేస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ సభ్యులు బత్తిని సాయ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్, రాష్ట్రనాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు మామిడి హరిష్, మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి, మండల నాయకులు చింతలపెల్లిశ్రీనివాస్, కోల సంతోష్, పిల్లి గోపాల్, మారవేణి రాజు, శ్రీశైలం, దూది సుధీర్ ,గుంటి వేణు, గొర్రె అఖిల్, క్రియాశీల సభ్యులు బిల్ల సతీష్ , పినికాసి అనిల్, సుంకపాక చంద్రశేఖర్, చిమ్మినగొట్టు శ్రీనివాస్, జంగిటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## అడవి పదిరలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



మండలంలోని అడవిపదిర గ్రామానికి చెందిన చింతల్తనం దేవయ్య కు 16000 రూపాయల సి ఏం ఆర్ ఎఫ్ చెక్కును శనివారం రోజు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షులు లక్కం బాబు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ ఏం సి డైరెక్టర్ పని నరసింగం కాంగ్రెస్ పార్టీ నాయకులు కదర్ల నరేందర్ గంగుల మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామ

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హమీద్ ను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం రాత్రి పరామర్శించారు. హమీద్ సహోదరుడు ఎండి జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వ విప్ వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, నాయకులు సంగీతం శ్రీనివాస్, పర్ష హనుమాన్లు లతోపాటు పలువురు జిల్లా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గ్రామస్తాయిలో విస్తరించనున్న రెడ్ క్రాస్సేవలు

*భువనగిరి రూరల్ మే 03 ప్రభాతవార్త:*

రెడ్ క్రాస్ జిల్లా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను గ్రామ స్థాయికి విస్తరించనున్నట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ ర్మనరసింహారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన రెడ్ క్రాస్ నూతన సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 196 దేశాలలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సేవలను వివరించారు. లక్ష్మీ ర్మనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను గ్రామస్థాయిలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులకు తెలిపారు. వెంకటరెడ్డి, దిడ్డి బాలాజీ, వెల్లంకి పురుషోత్తం రెడ్డి, పాల్గొన్నారు

## ఘనంగా ఐఎన్టీయూసి అవిర్భావ దినోత్సవ వేడుకలు

*మిర్యాలగూడ, మే 3 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్(ఐఎన్టియుసి)78వ అవిర్భావ దినోత్సవ వేడుకలు సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య అధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి సభ్యులుచిరుమర్రి కృష్ణయ్యతో కలిసి కేక్కట్ చేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, నిరంతరంకార్మికులకు అండగా ఉంటూ వారి పక్షాన పోరాడుతున్న అతిపెద్ద కార్మిక సంఘమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘంముఖ్య ఉపాధ్యక్షులు పెరిక వెంకటేశ్వర్లు, బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పైడిమర్రినర్సింహ్మారావు, టి.రాములు, మండల ప్రధానకార్యదర్శి బొంగరాల కిరణ్, ఎస్సీసెల్ మండల పార్టీ అధ్యక్షులు కుక్కల సురేష్తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తాయిలో విస్తరించనున్న రెడ్ క్రాస్ సేవలు

*భువనగిరి రూరల్ మే 03 ప్రభాతవార్త:*

రెడ్ క్రాస్ జిల్లా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలను గ్రామ స్థాయికి విస్తరించనున్నట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ ర్మనరసింహారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన రెడ్ క్రాస్ నూతన సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 196 దేశాలలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ సేవలను వివరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు లక్ష్మీ ర్మనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలను గ్రామస్థాయిలో నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్ది వెంకటరెడ్డి, దిడ్డి బాలాజీ, వెల్లంకి పురుషోత్తం రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు

## తూర్పు గూడెంలో కంఠమహేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మందుల సామేలు

*తుంగతుర్తి . మే 3.ప్రభాతవార్త :*

పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో జరుగుతున్న కంఠమ హేశ్వరుని ఉత్సవాల సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కంఠమ మహేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ ఉత్సవాలతో ఐక్యమత్యం పెరుగుతుందని అన్నారు. గౌడ కులస్తులు ఉత్సవాలను ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ,నల్లు రామచంద్రా రెడ్డి ,మల్లేష్ ,మహేందర్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

